సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper

సంకలనం : తెలుగుదేశం పార్టీ | 18 నవంబరు 2022 శుక్రవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 287



## ఆదోనిలో చంద్రన్నకు

# జనహోరధం

## రాష్ట్రానికి పట్టిన శనిగ్రహం జగన్‌రెడ్డి!

### నిప్పులు చెరిగిన చంద్రబాబునాయుడు

4,5,6

# మహాపురుషుడి మైలురాళ్లు



## మొదటి పారితోషికం

పల్లెటూరి పిల్ల సినిమాకి
రూ.1,116/-
మొదటి పారితోషికంగా
అందుకున్న
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ

### మెస్, కాస్మోటిక్ ఛార్జీలు

సంక్షేమ హాస్టల్స్‌లోని ప్రతి విద్యార్థికి వారి
అవసరాల నిమిత్తం సంవత్సరానికి
రూ.19,500 అందించారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్




తేనెలొలుకు తియ్యదనం
మన తెలుగుభాష సొత్తు.
సుమధుర లలిత సంస్కృతీ స్రవంతిగా
వాసికెక్కిన భాష మన తెలుగుభాష.
#100YearsOfNTR #NTRLivesOn


ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు
ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?
132 98.4% హామీల అమలు అంటే ఇదేనా?
FAIL
ప్రభుత్వ ఉద్యోగులు
పోలీసులు ఎప్పటినుంచో ఎదురు చూస్తున్న వీక్లీ ఆఫ్‌ను అమలు చేస్తాం.
నేడు
వీక్లీ ఆఫ్ హామీని
గాలికొదిలేసి పోస్టింగ్‌లకు
పెద్ద ఎత్తున జె-ట్యాక్స్
వసూలు
ఉద్యోగులను నిట్టనిలువునా వంచించిన జగన్‌రెడ్డి

# రాష్ట్రానికి పట్టిన శనిగ్రహం జగన్‌రెడ్డి!



- చిచ్చుపెట్టడం, రెచ్చగొట్టడంలో సిద్ధహస్తుడాయన
- నా అనుభవం అంత కూడా లేదు...నీ వయసు!
- మీ అప్పులకోసం జనం తాగుబోతులు కావాలా?
- యువత జాబులడిగితే గంజాయి ఇస్తారా జగన్?
- పోలీసులున్నది ప్రతిపక్షాలపై కేసులు పెట్టడానికా?
- ఊరికో సైకోను తయారుచేసి జనంమీదకు వదిలారు
- ఆదోని, ఎమ్మిగనూరు సభల్లో నిప్పులు చెరిగిన చంద్రబాబునాయుడు

*(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - ఆదోని)*

రాష్ట్రానికి జగన్‌రెడ్డి ఒక శనిగ్రహంలా దాపురించాడు. తప్పుచేశామని జనం ఇప్పుడు బాధపడుతున్నారు.మూడున్నరేళ్లలో రాష్ట్రంలో రౌడీయిజం,దోపిడీలు, నేరాలు పెరిగిపోయాయి. అభివృద్ధి ఆగిపోయిందని తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఆవేదన వ్యక్తంచేశారు.కర్నూలు జిల్లా అదోనిలో చంద్రన్న రోడ్ షోకు గతంలో ఎన్నడూ లేనివిధంగా జనంనుంచి కనీవినీ ఎరుగనిరీతిలో స్పందన లభించింది. ఆదోనిలో అధినేత బసచేసిన చెరుకూరి రెసిడెన్సీ నుంచి రోడ్‌షోగా సెంటర్‌కు చేరుకోవడానికి సుమారు గంటన్నరకుపైగా సమయం పట్టింది. అధినేత వస్తున్నారన్న విషయం తెలుసుకుని పరిసర ప్రాంతాల నుంచి జనం పెద్దఎత్తున తరలిరావడంతో అదోని పట్టణం జనసంద్రమైంది. అదోనిలో ప్రజలనుద్దేశించి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ బిడ్డకు పెళ్లి సంబంధం చూడాలంటే ఎన్నోవిధాలుగా ఆలోచిస్తారు. రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన గతఎన్నికల్లో మాత్రం ఒకమోసగాడి మాయమాటలకు పడిపోయారని అన్నారు. రాష్ట్రంలో మళ్లీ టిడిపి రావాలని కోరుతూ నాకు సంఘీభావం తెలిపేందుకు మీరంతా వచ్చారు. నా కర్నూలు పర్యటనలో వైసిపి చోటానేతలు వేషాలు వేస్తే... పోలీసులు చోద్యం చూస్తున్నారు. ప్రజలు తిర గబడితే నాకు బాధ్యత లేదు. ఆ తర్వాత మీ ఇష్టమని హెచ్చరించారు. రౌతుకొద్దీ గుర్రం... నేరగాడు జగన్‌రెడ్డి సిఎం కావడం వల్లే పోలీసులు ఇలా అయ్యారు. జగన్ ఊరికో సైకోను సిద్ధం చేశాడు. ఇటువంటి సైకోలుతమనేమీ చేయలేరని స్పష్టంచేశారు. నా అనుభవమంత లేదు ఈ ముఖ్యమంత్రి వయసు. నేను వెంకటేశ్వర యూనివర్సిటీలో ఎంఎ చేశాను. మరి ఆయన ఎక్కడ చదివారో ఎవరికీ తెలియదన్నారు. అదోని సభలో చంద్రబాబునాయుడు ఏమన్నారో ఆయన మాటల్లోనే...!

## అన్నివర్గాల ప్రజలపై బాదుడే బాదుడు!

రాష్ట్రంలో అన్ని వర్గాలపైనా వైసిపి ప్రభుత్వం బాదుడే బాదుడు అన్నరీతిలో ఇష్టారాజ్యంగా పన్నుల భారం మోపుతోంది. చెత్తమీద పన్ను వేసే చెత్త ముఖ్యమంత్రిని ఏమనాలి? మనం మరుగుదొడ్లు కట్టిస్తే వాటిపైనా పన్ను ఈ ప్రభుత్వం పన్నువేస్తోంది. రాష్ట్రంలో ఎక్కడైనా ఇసుక దొరుకుతాఉందా.... ఈ ఊళ్లో స్థానికులకు అందుబాటులో ఉండదు గానీ కర్నాటక, హైదరాబాద్‌లో మాత్రం దొరుకుతుంది. ఇక్కడ ఎమ్మెల్యే ఏం చేస్తున్నారు? సాయంత్రానికి డబ్బులు లెక్కపెట్టుకుంటున్నాడు.

## దోపిడీ విద్యలో ఆరితేరిన జె-గ్యాంగ్

మద్యం మాఫియాతో జగన్ హెూల్‌సేల్‌గా దోపిడీ చేస్తున్నారు. మద్యం తయారు చేసేది, అమ్మేది రెండూ ఆయనే. ప్రకాశం జిల్లాలో హవాలా మంత్రి. కర్నూలులో బెంజి మంత్రి. ఇదీ జగన్ క్యాబినెట్. ఇసుక సొమ్ము, మద్యం సొమ్ము చాలడం లేదు. నకిలీ విత్తనాలతో పత్తిరైతులను ముంచారు. నాడు తప్పుచేస్తే తాట తీస్తాను అనిభయం ఉంది కాబట్టి అక్రమాలకు అంతా భయపడ్డారు.కానీ నేడు ఎమ్మెల్యేలే అవినీతిలోభాగస్వాములు అవుతున్నారు.వైసిపినేతలు ఖనిజసంపద దోచేస్తున్నారు. భూకబ్జాలు చేస్తున్నారు. చుక్కల భూమి పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇలా చేసి ప్రజల ఆస్తులు కొట్టేస్తున్నారు. ప్రతిరోజు ప్రజలు తమ భూములు ఉన్నాయో, పోయాయో చూసుకోవాల్సిన పరిస్థితి దాపురించింది.

## అన్నక్యాంటీన్లు ఏం పాపం చేశాయి?

అన్న క్యాంటీన్లు ఏం పాపం చేశాయి? నా మీద పాపంతో నేను పెట్టిన అన్నక్యాంటీన్‌లు మూసి వేశాడు. తమిళనాడులో అమ్మ క్యాంటీన్‌లను సిఎం స్టాలిన్ కొనసాగించాడు.ప్రభుత్వం మూసివేసిందని అన్నక్యాంటీన్‌లు మేం పెడుతుంటే కూడా అడ్డుకుంటున్నాడు. మళ్లీ అధికారంలోకి రాగానే మండలకేంద్రాల్లో కూడా అన్న క్యాంటీన్‌లు పెడతాం. నేను సిఎంగా ఉండి ఉంటే పెన్షన్ 3వేలు అయ్యేది. రూ.200 ఉన్న పెన్షన్ రూ.2వేలు చేసింది టీడీపీనే. ఆంక్షలు పెట్టి పెళ్లి కానుక నిలిపివేశారు. చంద్రన్న భీమా పథకం నిలిపివేశారు. మట్టి ఖర్చులకు రూ.30వేలు ఇచ్చాను. అదీ ఆపేశారు. రంజాన్ తోఫా ఇచ్చాను. దుకాన్ మకాన్ పథకం నిలిపివేశారు.

## తెలుగుదేశం బిసిల పార్టీ

తెలుగు దేశం బిసిల పార్టీ. వారికి నేను అండగా ఉంటా. వాల్మీకీ, కురబ, వడ్డెర, కమ్మరి, కుమ్మరి సహా అన్ని కులాలను ప్రభుత్వంలోకి వచ్చాక ఆదుకుంటా. యువతకు జగన్ ఇచ్చిన ఉద్యోగాలు మటన్ కొట్లో ఉద్యోగం, వాలంటీర్ ఉద్యోగం. రైతుల పిల్లలు, కూలీల పిల్లలు కూడా ఐటీ ఉద్యోగాలు చేసే పరిస్థితి కల్పించాను. ఇప్పుడు యువత ఉద్యోగాలు అడిగితే గంజాయి ఇస్తున్నారు. సమాజాన్ని జగన్‌రెడ్డి చెడగొడుతున్నాడు. సంక్షేమం నిలిపివేస్తానని నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నేను సంపద సృష్టించి సంక్షేమాన్ని అమలు చేస్తాను. బుద్ధి ఉన్న సిఎం ఎవరైనా కలెక్టరేట్‌లు, ప్రభుత్వభవనాలు తాకట్టుపెడతారా?యువతలో ఉన్న భయం పోవాలి. మీ ఎమ్మెల్యే కేసుపెడితే ఏమవుతుందని చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు.

## వైసిపి గూండాలకు భయపడను!

నేను వైసిపిల గూండాలకు, పేటీఎం బ్యాచ్ కు భయపడను. పవన్ కళ్యాన్ విశాఖ పట్నం పోతే అక్కడా పోలీసులు, వైసిపి గూండా కుమ్మక్కయి అయ నను ఇబ్బంది పెట్టారు. గుంటూరు జిల్లా ఇప్పటంలో 120 అడుగుల రోడ్డు వేస్తారా? బస్సు రాని ఊరికి 120 అడుగుల రోడ్డు వేస్తారట రేపు మేము కూడా వైసిపి నేతల ఇళ్లపై రోడ్లు వెయ్యలేమా... ఫ్లైవోవర్‌లు కట్టలేమా? విశాఖలో మెడ మీద కత్తిపెత్తి భూములు, వ్యాపారాలు రాయించుకుంటున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే టివి చానల్స్‌ను ఉన్మాది జగన్‌రెడ్డి రాకుండా చేస్తున్నాడు. నేను ఆరోజు ఇలా చేసి ఉంటే సాక్షి టివి, సాక్షి పేపర్ వచ్చేదా? ప్రసారాలు కేబుల్ టివి నిర్వాహకుల దయాదాక్షిన్యాలు కాదు. నిబంధనల ప్రకారం పనిచెయ్యాలి. సిఐడి అధికారులు అక్రమ కేసులు, అరెస్టులతో తప్పులు చేస్తున్నారు.

## తిరగబడితే పరిస్థితి ఏంటో ఆలోచించుకోండి!

అధికారపార్టీ వత్తిళ్లతో పోలీసుల వేధింపులు తట్టుకోలేక టిడిపి కేడర్ తిరగబడితే పరిస్థితి ఏమిటో పోలీసులు ఆలోచించుకోవాలి. రాయదుర్గం నియోజకవర్గంలో ఓ కుటుంబాన్ని కానిస్టేబుల్ బెదిరించారు. దీంతో ఆ కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. బంగారం స్మగ్లింగ్‌పై ఒకరు వార్తను ఫార్వర్డ్ చేశారని సిఐడి పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. పోలీసు వ్యవస్థ ఎందుకు ఇలా తయారైందో అర్థంకావడం లేదు. వాస్తవానికి పోలీసుల కూడా జగన్‌రెడ్డి అరాచక పాలనతో ఇబ్బందులు పడుతున్నారు, సమయానికి జీతం, పెన్షన్లు, అలవెన్సులు రావడం లేదు. వైసిపి విధ్వంస పాలనలో వారి పిల్లలు కూడా నష్టపోయారు.

# మీ అప్పులకోసం జనం తాగుబోతులు కావాలా?

## ఎమ్మిగనూరులో రోడ్ షోలో చంద్రబాబునాయుడు



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - ఎమ్మిగనూరు)

జె బ్రాండ్స్‌తో జగన్ పేదప్రజలను నిలువునా దోచుకుంటున్నాడు. ఎన్నికలకుముందు మద్యపాన నిషేదం అన్నాడు. ఇప్పుడు మాటతప్పి మడమతిప్పి 25ఏళ్ల మద్యం ఆదాయం తాకట్టు పెట్టి 25వేల కోట్లు అప్పులు తెచ్చాడు. జగన్ తెచ్చిన అప్పులు తీర్చడానికి జనం తాగుబోతులుగా మారాలా అంటూ తెలుగు దేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు నిప్పులు చెరిగారు.ఎమ్మిగనూరులో గురువారం రాత్రి నిర్వహిం చిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ... రాష్ట్రంలో గ్రానైట్ క్వారీలు, భూములు, గనులు అన్నీ జగన్ కే కావాలని అన్నారు. విశాఖపట్నంలో 40వేల కోట్ల భూ ములు అక్రమించాడు. ఆ కుంభ కోణాలు బయటకు రాకుండా చేయడానికి మూడురాజధానుల నాటక మాడుతున్నారు. ప్రపంచంలో ఎక్కడైనా మూడు రాజ ధానులు ఉన్నాయా అని ప్రశ్నించారు. తాను చేస్తున్న పోరాటం తన కోసం కాదని, ఈ రాష్ట్రంలో చదువు కున్న లక్షలాదిమంది బిడ్డల భవిష్యత్తు కోసమని అన్నా రు. ఎమ్మిగనూరు సభలో చంద్రబాబునాయుడు ఏమ న్నారో ఆయన మాటల్లోనే...!

### ఇసుక కిలోల్లో కొనే పరిస్థితి వచ్చింది!

వైసిపి పాలనలో ప్రజలపై బాదుడే బాదుడు అన్న చందంగా మోయలేని భారాలు మోపుతున్నారు. నిత్యా వసరాల సహా అన్ని వస్తువుల ధరలు పెరిగిపోయా యి. రాష్ట్రంలో ఇసుకను కూడా కేజీల లెక్కన కొను క్కునే పరిస్థితికి తీసుకువచ్చారు. జాబ్ క్యాలెండర్ లేదు.జగన్ యువత భవిష్యత్ లేకుండాచేశాడు. నాడు హైదరాబాద్‌ను నేను అభివృద్ధి చేసి ఉండక పోతే ఇప్పుడు తెలంగాణ ఏమయ్యేది.? ఆ కసితో ఏపిలో కూడా అభివృద్ధి చెయ్యాలి అని ప్రయత్నించాను. 2029కి రాష్ట్రం దేశంలో మొదటి స్థానంలో ఉంచాలి అని ప్రయత్నం చేశాను.

### మూడు వద్దు... ఒకటే ముద్దు

మూడు రాజధానులపై ఎమ్మిగనూరు ప్రజలు మాటే రిఫరెండం అంటూ మీకు మూడు రాజధానులు కావాలా.... ఒక్క రాజధాని కావాలా అని ప్రజలను చంద్రబాబునాయుడు ప్రశ్నించగా... ఒక్క రాజధానే అంటూ ప్రజల నినాదాలతో మద్దతు పలికారు. తాడే పల్లిలో ఉన్న జగన్ ఇది చూడాలి. ఏపి రాజధాని ఏది అంటే ఏం చెప్పాలి. జగన్‌కు సిగ్గులేదు. అలా మనం ఉండగలమా? పులివెందులలో బస్‌స్టాండ్ కట్టలేని వాళ్లు...రోడ్ల గుంతలు పూడ్చలేని వాడు మూడు రాజ ధానులు కడతాడా? కర్నూలుజిల్లాలో ఓమంత్రి ఉన్నా డు. అయన అప్పుల మంత్రి. మూడు రాజధానులు కాదు. ఒక్కటే ఉండాలి అని చెప్పలేని దద్దమ్మ మంత్రి ఆయన. మరో మంత్రి క్లబ్బులు పెట్టి పేకాట ఆడిస్తా డు. అక్రమమద్యం అమ్ముతాడు. భూకబ్జాలు చేస్తాడు. కర్నూలు జిల్లా నుంచి వలసలు పోతుంటే కార్మిక శాఖా మంత్రి ఏం చేస్తున్నాడు?

### ముందుచూపుతో నదుల అనుసంధానం

ముందుచూపుతో పట్టిసీమ కట్టి నదుల అనుసం ధానానికి శ్రీకారం చుట్టాను. టిడిపి హయాంలో 72 శాతం పోలవరం పూర్తి చేశాం. టిడిపి వచ్చి ఉంటే 2020కే పోలవరం పూర్తి అయ్యేది. నదుల అనుసం ధానం జరిగి ఉంటే ఎమ్మిగనూరుకి కూడా నీరు వచ్చే ది. గురురాఘవేంద్ర ప్రాజెక్టు అంటే ఎప్పుడూ నాకు బివి మోహన్ రెడ్డి గుర్తుకు వస్తారు. బివి మోహన్‌రెడ్డి పోరాటంతో గురు రాఘవేంద్ర ప్రాజెక్టు పూర్తిచేశాం. గాజుల దిన్నె ప్రాజెక్టు పూర్తి చేశాం. ఇప్పుడు ఎత్తు మరో మీటరు పెంచుతారట. మరోవైపు నకిలీ విత్తనా లతో పత్తి రైతులు దెబ్బతిన్నారు. మద్దతు ధర లేక టమాటా రైతులకు భారీ నష్టం వాటిల్లింది. మెట్టప్రాం తాలు కర్నూలు జిల్లాకు వచ్చాయి. ఇక్కడ ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి చేయాల్సి ఉంది.

### కర్నూలు జిల్లా అభివృద్ధి టిడిపి హయాంలోనే!

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కర్నూలు కు ఎయిర్ పోర్టు తెచ్చాం. సోలార్ పార్క్ తెచ్చాం. అనం తపురంలో కియా పరిశ్రమ తెచ్చాం. ఎమ్మిగ నూరులో అభివృద్ధి జరిగింది అంటే టిడిపి హయాంలోనే. హం ద్రీనీవా,ముచ్చుమర్రి ప్రాజెక్టులనుపూర్తిచేసింది మేమే. డబ్బుల కోసం కక్కుర్తి పడి రాయలసీమ లిఫ్ట్ అని జగన్ మాయ మాటలు చెప్పాడు.

### సంక్షేమంపై వైసిపి తప్పుడు ప్రచారం

సంక్షేమంఅనేది మొదలుఅయ్యిందే టిడిపిహయాం నుంచి. మేం సంక్షేమం ఆపేస్తామా? పెళ్లి కానుకకు ఎన్ని ఆంక్షలుపెట్టారు. ఎవరికీ పథకం రాకుండా అనే క ఆంక్షలుపెట్టారు. నాడు టిడిపి హయంలో ఎవరైనా పెళ్లిచేసుకుంటే పెళ్లి పీటల మీద పెళ్లి కానుక ఇచ్చాం. చంద్రన్న భీమా ద్వారా 5లక్షల సాయం చేశాం. మట్టి ఖర్చులకు 30వేలు ఇచ్చిన ప్రభుత్వం మనది. నిరుద్యో గ భృతితో యువతకు అండగా నిలిచాం.

### మైనారిటీలకు అండగా నిలచింది మేమే

రాష్ట్రంలో మైనారిటీలకు అండగా నిలచింది తెలు గుదేశం పార్టీనే. టిడిపి హయాంలోనే మైనార్టీ కార్పొ రేషన్ పెట్టాం. మైనారిటీవర్గం ఆలోచించాలి. టిడిపికి అండగా ఉండాలి.ఇప్పుడు మైనారిటీలకు దుల్హన్ రావ డంలేదు. మకాన్ దుకాన్ పథకం లేదు. రంజాన్ తోఫా రావడం లేదు. ఆడబిడ్డలకు గౌరవం ఇచ్చిందే తెలుగుదేశంపార్టీ. డ్వాక్రా సంఘాలు పెట్టింది తెలుగు దేశం ప్రభుత్వమే. స్వయంగా ప్రధాని ఈ విషయం వాళ్ల పార్టీ మీటింగ్ లో చెప్పారు.

### కమలాసన్‌ను మించిన నటుడు జగన్

జగన్ రెడ్డి చిచ్చుపెట్టడం, రెచ్చగొట్టడంలో సిద్ద హస్తుడు. బాబాయ్ హత్య కేసులో అసత్యాలు చెప్పారు. గుండెపోటు అని చెప్పారు. వివేకా హత్య కేసులో ఆయన కుమార్తె న్యాయం కోసం న్యాయం చేస్తుంది. బాబాయ్ హత్య ఘటన పై కథలు చెప్పి జగన్ ఓట్లు వేయించుకున్నాడు. బాబాయిని చంపిన వాడు నిన్ను నన్ను లెక్కచేస్తాడా? తండ్రి హత్య విషయంలో సుప్రీం కోర్టులో పోరాడుతున్న సునీతా రెడ్డిని అభినందించాలి. ఆమె పోరాటం కారణంగానే ఇప్పుడు కేసు వేరే రాష్ట్రానికి వెళుతుంది. కోడికత్తి డ్రామా ఆడిన పెద్ద మనిషి జగన్ మోహన్ రెడ్డి. జగన్ అద్భుత మైన నాటకాల రాయుడు....నటనలో కమల హాసన్‌ను మించిపోతున్నాడు. రాష్ట్రంలో బ్లూమీడియా జగన్ ఏం చేసినా డప్పు కొడుతుంది.

### ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఏమైపోయారు?

ఎమ్మిగనూరులో ఎమ్మెల్యే మిస్సింగ్. ఆయన ఏమైపోయారో తెలియదు.ఎమ్మిగనూరులో రూ.146 కోట్ల తాగునీరు పథకం రద్దు. 92ఎకరాల్లో తెచ్చిన టెక్స్‌టై ల్స్ పార్కు రద్దుచేశారు. ఆ స్థలం కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు.చేనేతల కోసం ఇక్కడ రెండు క్లస్టర్‌లను మంజూరు చేస్తే అవీ రద్దు చేశా రు. నాడు మిగిలిపోయిన 10శాతం యుజిడి పను లూ మూడున్నరేళ్లలో చెయ్యలేదు.పట్టణంలో 3200 టిడ్కో గృహాలు కడితే...వాటినీ కేటాయించ లేదు. త్రాగునీరు సరఫరా కోసం 2వ ఎస్ఎస్ ట్యాంక్ కోసం స్థలాన్ని కేటాయిస్తే వైసిపి నాయకులు 95 ఎకరాల ప్రభుత్వ భూమిని కొట్టేసే ప్రయ త్నం మొదలు పెట్టారు. మున్సిపాలిటీకి 14వ ఆర్థిక సంఘం ఇచ్చిన రూ.13 కోట్లు వెనక్కి పోయా యి. టౌన్‌లో జామియా మసీదు నిర్మాణం కోసం ఇచ్చిన 30లక్షలు వృధా చేశారు. ఎన్‌టిఆర్ కూర గాయల మార్కెట్‌లో షాపుల పనులూ ఆపేశారు. ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్‌లో పత్తి కొనుగోలు కేంద్రం మూసేశారు. నేత పితామహుడు పద్మశ్రీ మా చాని సోమప్ప గారు ప్రజల అవసరాల కోసం స్థలాన్ని ఇస్తే.. షెడ్లు నిర్మించి స్థలాన్ని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని చంద్రబాబునాయుడు మండిపడ్డారు.

## అదోని, ఎమ్మిగనూరుల్లో

# చంద్రన్నకు బ్రహ్మరథం

### కనీవినీ ఎరుగని రీతిలో సభలకు హాజరైన జనం ◆ 1983 తర్వాత ఇంతటి జనాన్ని చూడలేదంటున్న నేతలు

*(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - ఎమ్మిగనూరు)*

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు రెండోరోజు కర్నూలు జిల్లా పర్యటనకు ప్రజలనుంచి అనూహ్య స్పందన లభించింది. అదోని, ఎమ్మిగనూరులో అధినేత రోడ్ షోలు, సభలకు జనం పోటెత్తారు. మధ్యాహ్నం 12.30గంటలకు చంద్రబాబునాయుడు రోడ్‌షో అదోని పట్టణంలో ప్రారంభం కాగా, ముగిసే సరికి 2.30గంటలైంది. అధినేత వస్తున్న సమయంలో పట్టణంలోని రోడ్లన్నీ జనంతో కిటకిటలాడాయి. దారిపొడవునా అభిమానులు, కార్యకర్తలు అధినేతకు గజమాలలు సమర్పించారు. డప్పు శబ్దాలు, బాణసంచా మోతతో రోడ్లు దద్దరిల్లాయి. జై చంద్రబాబునాయుడు, జై తెలుగుదేశం నినాదాలతో హోరెత్తించారు. చంద్రన్న వస్తున్న దారివెంట పెద్ద ఎత్తున పూలుచల్లుతూ స్వాగతం పలడంతో రోడ్లన్నీ పసుపుతివాచీ మాదిరిగా మారాయి. దారిపొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ ఎమ్మిగనూరు చేరుకునే సరికి రాత్రి 9గంటలైంది. ఎమ్మిగనూరు శివార్లలో జాతీయ రహదారిపై 10కిలోమీటర్ల ముందునుంచే కార్యకర్తలు, ప్రజలు ఎదురేగి స్వాగతం పలికారు. మోటారు సైకిళ్లతో ర్యాలీగా అధినేతను ఎమ్మిగనూరుకు తీసుకొని వచ్చారు. ఎమ్మిగనూరులో రోడ్లన్నీ జనంతో కిక్కిరిసిపోయాయి. నిర్ణీత సమయానికంటే 2గంటల ఆలస్యంగా అధినేత ఎమ్మిగనూరు చేరుకున్నప్పటికీ జనం నిల్చున్నచోట ఎక్కడివారు అక్కడే ఉండిపోయారు. ఎమ్మిగనూరులో మహిళలు, చిన్న పిల్లలు మేడలపైనుంచి అధినేతకు చేతులు ఊపుతూ స్వాగతం పలకగా, యువకులు హోర్డింగులు, విద్యుత్ పోల్స్ పై సైతం ఎక్కి కేరింతలు కొట్టారు. ఎమ్మిగనూరు సభకు ముందు చంద్రబాబునాయుడు



ఓ చేనేత కార్మికుడు ఇంటికివెళ్లి ఆయన పడుతున్న సాదకబాధలను తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక మీకు అండగా నిలబడతుందని భరోసా ఇచ్చారు. చంద్రబాబునాయుడు సభలకు వస్తున్న కార్యకర్తలపై పలుచోట్ల పోలీసులు కొట్టి హింసించినప్పటికీ కార్యకర్తలు ఏమాత్రం వెనక్కి తగ్గకుండా అధినేత సభకు హాజరై తమ అభిమానాన్ని చాటుకున్నారు. 1983 తర్వాత ఇంతటి జన ప్రభంజనాన్ని గతంలో ఎన్నడూ చూడలేదని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయానికి ఈ జనసంద్రమే సంకేతమని టిడిపి ఎమ్మిగనూరు ఇన్ చార్జి బివి జయనాగేశ్వరెడ్డి మీడియాతో తమ ఆనందాన్ని పంచుకున్నారు. చంద్రబాబునాయుడు 3వరోజు పర్యటనలో భాగంగా కర్నూలు శుక్రవారం మధ్యాహ్నం పార్టీ ముఖ్యనేతలతో సమావేశమవుతారు. నూతనంగా నిర్మించిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి... ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం కర్నూలులో రోడ్ షో నిర్వహించి ప్రజలనుద్దేశించి మాట్లాడతారు. ఇప్పటివరకు తమ అడ్డాగా భావిస్తూ విర్రవీగుతున్న వైసిపినేతలకు చంద్రబాబునాయుడు పర్యటనలకు వస్తున్న స్పందన చూసి వెన్నులో వణుకుపుడుతోంది.

# గొడ్డలిపోటును వారసత్వంగా తీసుకున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

### టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి, నవంబరు 17(చైతన్యరథం):** తుని నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు, తుని ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షులు పోల్నాటి శేషగిరిరావుపై స్థానిక ఎమ్మెల్యే దాడిశెట్టి రాజా అనుచరులు గొడ్డళ్లతో దాడి చేయడాన్ని తెలుగుదేశంపార్టీ తీవ్రంగాఖండించింది. శేషగిరిరావు ఇంట్లో ఉండగానే వైసీపీ గూండాలు దాడికి దిగారని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు గురువారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. జగన్ రెడ్డి గొడ్డలిపోటును మంత్రులు, ఎమ్మెల్యేలు వారసత్వంగా తీసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ఆగడాలకు అడ్డుగా నిలబడి, ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను నిలదీసే టీడీపీ నేతల గళాలను అణిచివేసేందుకు కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. తుని నియోజకవర్గంలో కాపులకు అన్యాయం చేస్తున్న వైసీపీ చర్యలను నిలదీస్తున్నందుకే శేషగిరిరావును చంపడానికి ప్రయత్నించారన్నారు. కాపు సామాజికవర్గాన్ని జగన్‌రెడ్డి, వైసీపీ నాయకులు గొడ్డళ్లతో వేటాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. హత్యలు, దాడులు చేసి బెదిరించే ఈదుష్ట ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసి, ప్రజాప్రభుత్వాన్ని తెచ్చుకోవాలని పిలుపు ఇచ్చారు. హత్యాయత్నం చేసిన వారిని, చేయించిన వారిని కటకటాల వెనక్కి పంపే వరకు బాధితుల తరపున పోరాడుతామని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# ఆదోని, ఎమ్మిగనూరులో చంద్రన్నకు నీరాజనం



# లోకేష్ మాట ఇచ్చాడంటే నెరవేరుస్తాడంతే!

◆24గంటల్లో యుద్ధప్రాతిపదికన రోడ్లు

◆పోల్కంపాడు దేవునిమాన్యంలో 7రోడ్లు

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - మంగళగిరి)



ఇచ్చిన మాట ప్రకారం 24గంటల్లో ఏడురోడ్లు వేయించి తానేంటో నిరూపించుకున్నాడు యువనేత నారా లోకేష్ . మంగళగిరి నియోజకవర్గంలో తాడేపల్లి మండల పరిధిలోని పోల్కంపాడు దేవుడి మాన్యం నివాసితుల కోసం సొంత నిధులు వెచ్చించి జంగిల్ క్లియరెన్స్, గుంతల పూడ్చివేత, చిప్స్ పరిచి జనాలు తిరిగేందుకు వీలుగా రహదారుల ఏర్పాటుచేశారు. మా ఇళ్లు పడగొట్టడానికి జగన్ జేసీబీలు వస్తుంటే..మా ఇళ్లకు లోకేష్ రోడ్లు వేయించారని ఉండవల్లి వాసులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. మాట ఇచ్చిన ఒక్క రోజులోనే నెరవేర్చిన లోకేష్ కి వారు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో నారా లోకేష్ స్టైలే వేరు. జనాన్ని ఆదుకుంటూ అసలు సిసలు నాయకుడిగా ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రతిపక్షంలో వున్న పార్టీ నేత. అయినా సరే.. మాటిచ్చి%--%నారా లోకేష్%--%..24 గంటల్లో నెరవేర్చారని ప్రజలు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా నారా లోకేష్ ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారు. ఆపదలో వున్నవారిని ఆదుకుంటున్నారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను సొంత సొమ్ము వెచ్చించి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలైతే నేరుగా సంబంధిత అధికారి ప్రజాప్రతినిధులకు విన్నవిస్తున్నారు. వారు స్పందించకపోతే..తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్య లేకుండా చేసే బాధ్యత తాను తీసుకుంటున్నారు. ఈ నెల 15వ తేదీన మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లి గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవుని మాన్యం ప్రాంత ప్రజలు తమ రోడ్ల దుస్థితిని లోకేష్ కి చూపించారు. ఈ దుర్మార్గ ప్రభుత్వం అడ్డుకోకుండా వుంటే 48 గంటల్లో మీ రోడ్ల సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు లోకేష్. 24 గంటలు పూర్తి కాక ముందే ముళ్లపొదలు, గుంతలతో రూపురేఖలు మారిన రోడ్లు మరమ్మతులు ఆరంభించారు. జంగిల్ క్లియరెన్స్ చేయించి, గుంతలు పూడ్చిన తరువాత చిప్స్ తో ఏడు రోడ్లను సిద్ధం చేయించారు. రాత్రి తమ రోడ్ల ఇబ్బందులు తెలుసుకుని 24 గంటల్లో ఇళ్లకు వెళ్లేందుకు సాఫీగా రోడ్లను వేయించిన నారా లోకేష్ కి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. దటీజ్ లోకేష్...!









# వైసీపీ పాలనలో నల్లధనం ఎగుమతుల్లో ఏపీ నెం.1

- కొల్లగొట్టిన సొమ్ము ప్రవేట్ విమానాల ద్వారా విదేశాలకు తరలింపు
- బేగంపేట, విజయవాడ విమానాశ్రయాలే కేంద్రాలు
- ఢిల్లీ లిక్కర్‌స్కాం కేసులో ఈడీ దర్యాప్తులో బట్టబయలు
- విజయవాడ ఎయిర్ పోర్ట్‌కు సీఐఎస్ఎఫ్ ఎదుకు రాలేదు?
- తెలంగాణవాసిని ఏపీ ఎయిర్ పోర్ట్ కార్పోరేషన్ సలహాదారుగా ఎందుకు నియమించారు?
- తిరుపతి వెళ్లాల్సిన సీఎం విమానం బేగంపేటలో ఎందుకు ఆగింది ?
- విజయవాడ ఎయిర్‌పోర్ట్‌లో కూడా ఈడీ, సీబీఐ దర్యాప్తు జరపాలి
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్



అమరావతి, నవంబరు 17(చైతన్యరథం): వైసీపీ నేతలు రాష్ట్రంలో కొల్లగొట్టిన అవినీతిని సొమ్మును ప్రవేట్ విమానాల ద్వారా విదేశాలకు తరలిస్తున్నారని, దీనికి బేగంపేటతో పాటు విజయవాడ ఎయిర్ పోర్టు ప్రధాన కేంద్రంగా మారిందని తెలుగుదేశంపార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... వేల కోట్ల నల్లధనం బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి తరలించినట్లు ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఈడీ దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. 'జెట్ సెట్ గో' పేరుతో కనికా రెడ్డి ప్రైవేట్ విమానాలను బేగంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి నడుపుతోంది. ఈ కనికారెడ్డి ఢిల్లీ లిక్కర్ స్కాంలో అడ్డంగా దొరికిపోయిన అరబిందో ఫార్మా శరత్ చంద్రారెడ్డి భార్య. ఢిల్లీ లిక్కర్ స్కాం అంతా ఏ1, ఏ2 సన్నిహితుల చుట్టూనే తిరుగుతోంది. రాష్ట్రంలో వైసీపీనేతలు ఇసుక,మద్యం, మైనింగ్, డ్రగ్స్ తదితర కుంభకోణాల్లో కొల్లగొట్టిన అవినీతి సొమ్మును విదేశాలకు ప్రవేట్ విమానాల్లో తరలిస్తున్నారని మేం చాలా సార్లుచెప్పాం. ఇప్పుడు ఢిల్లీ లిక్కర్ స్కాంతో ఆ విషయాలన్ని ఒక్కోటి బయటపడుతున్నా యి.

## విజయవాడ విమానాశ్రయం కేంద్రంగా నల్లధనం తరలింపు

జగన్‌రెడ్డి ముఠా నల్లదనాన్ని తరలిచేందుకు విజయవాడ ఎయిర్‌పోర్ట్‌ని కేంద్రంగా మలుచుకుంది. గతంలో సీఎం దావోస్ పర్యటన సమయంలో విజయవాడ నుంచి నేరుగా దావోస్ వెళ్లకుండా వయా లండన్ మీదుగా వెళ్లినపుడే మేం అనుమానం వ్యక్తంచేశాం. జగన్‌రెడ్డి అవినీతి సొమ్మును ఆరోజు ప్రృతేక ఫ్లైట్‌లో లండన్ తరలించారన్నది నేడు బేగంపేట ఎయిర్ పోర్ట్ ఉదంతంతో స్పష్టమైంది. బేగంపేట ఎయిర్‌పోర్ట్ కేంద్ర బలగాల చేతిలో లేకపోవటం వల్లే ఇష్టానుసారంగా నల్లదనం తరలించారని ఈడీ చెప్పింది. విజయవాడ ఎయిర్‌పోర్ట్ కూడా కేంద్రబలగాల చేతిలో లేదు. అందు వల్ల విజయవాడ ఎయిర్ పోర్ట్ నుంచి కూడా నల్లధనం తరలించకుండా ఉంటారా?బేగంపేట్‌తో పాటు విజయవాడ ఎయిర్‌పోర్ట్‌లో కూడా ప్రత్యేక విమానాల రాకపోకలపై ఈడీ, సీబీఐ దర్యాప్తు జరపాలి. గత మూడున్నరేళ్లలో విజయవాడ నుంచి ఎన్ని ప్రవేట్ విమానాలు వెళ్లాయో, అవి ఎక్కడికి వెళ్లాయో, అందులో ఎవరు ప్రయాణించారో బయటపెట్టాలి.

## తెలంగాణవాసిని ఏపీ ఎయిర్ పోర్ట్ కార్పోరేషన్ సలహాదారుగా ఎందుకు నియమించారు?

సీఎం సామాజివర్గానికి చెందిన తెలంగాణ వ్యక్తి వి.ఎన్.భరత్‌రెడ్డిని ఏరికోరి ఏపీ ఎయిర్‌పోర్ట్ కార్పోరేషన్ సలహాదారుగా ఎందుకు నియమిం చారు? ఏపీలో అంత మేధావులు ఎవరూలేరా? ప్రవేట్ విమానాల ద్వారా నల్లధనం తరలించడంలో సిద్ధహస్తుడు కాబట్టే భరత్‌రెడ్డిని నియమించారా? భరత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉన్న బేగంపేట్ ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రవేట్ విమానాల్లో నల్లధనం తరలింపు జరిగినపుడు విజయవాడ ఎయిర్‌పోర్ట్‌లో ఎందుకు జరగదు?ఇక్కడ ఈడీ, సీబీఐ తక్షణమే దర్యాప్తు జరపాలి. అందులో భరత్‌రెడ్డి పాత్రపై విచారణ చేయాలి.

## విజయవాడ టూ తిరుపతి వయా బేగంపేట ఎందుకు?

విజయవాడ నుంచి తిరుపతి వెళ్లాలంటే మధ్యలో బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కి వెళ్లాలా? ఈ మధ్యన విజయవాడ నుంచి తిరుపతి వెళ్లాల్సిన ముఖ్యమంత్రి విమానం బేగంపేట ఎయిర్‌పోర్ట్‌లో ఎందుకు దిగిందో ఇవాళ ఈడీ దర్యాప్తుతో అర్థమైంది.

ఆ రోజున విజయవాడ నుంచి బేగంపేటకు ఎన్ని సూట్‌కేసుల నల్లధనం తీసుకెళ్లావ్ జగన్‌రెడ్డి? జగన్ రెడ్డి ప్లాన్‌లన్నీ నేడు ప్రజలకు స్పష్టంగా అర్థమవుతున్నాయి.

## గాల్లో నల్లడబ్బు తరలింపులో జగన్ రెడ్డి నెంబర్ 1

గాల్లో నల్లడబ్బు తరలించటంలో జగన్‌రెడ్డి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారు. వైసీపీ పాలనలో నల్లదనం ఎగుమతుల్లో ఏపీ నెం.1 నిలిచింది. ఏపీ నుంచి జగన్‌రెడ్డి ముఠా నల్లధనం విదేశాలకు తరలించకుండా అడ్డుకోవాలంటే విజయవాడ ఎయిర్‌పోర్ట్‌లో సీఐఎస్ఎఫ్ బలగాలతో రక్షణ కల్పించాలని, అందుకు కేంద్ర విమానాయానశాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని కొమ్మారెడ్డి పట్టాభిరాం డిమాండ్ చేశారు.

## విజయవాడ ఎయిర్‌పోర్ట్‌కు సీఐఎస్ఎఫ్ రాకుండా ఎందుకు అడ్డుకున్నారు?

విజయవాడ ఎయిర్‌పోర్ట్‌కి సీఐఎస్ఎఫ్ బలగా లతో రక్షణ కల్పించేందుకు నాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు కేంద్ర హెూంమంత్రి త్వశాఖపై తెచ్చిన ఒత్తిడితో ఆమోదం లభించింది. మార్చి 7, 2019న సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ రాజేష్ రంజన్ కూడా పత్రికా ముఖంగా స్టేట్‌మెం ట్ ఇచ్చారు. దేశంలో కొత్తగా 15 విమానాయాత్ర యాలు, పలు సంస్థలకు భద్రత ఇవ్వదలిచామని, అందులో విజయవాడ ఎయిర్‌పోర్ట్ కూడా ఉందని రాజేష్ రంజన్ చెప్పారు. కానీ, తర్వాత ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ముఖ్య మంత్రి దాన్ని ఎందుకు అమలు పరచలేదు. 2019 మార్చిలో అనుమతి పొందినా కూడా ఇప్పటి వరకు సీఐఎస్ ఎఫ్ భద్రత రాకుండా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఎందుకు అడ్డుకున్నారు? ఇప్పటి వరకు విజయ వాడ ఎయిర్‌పోర్ట్ ఏపీ పోలీసుల చేతిలోనే ఎందుకు ఉంది? సీఐఎస్ఎప్ భద్రత లేకుంటే వేల కోట్ల నల్లధనం తరలించవచ్చునా?

## రాష్ట్రంలో నీరుగారిన పోలీసు వ్యవస్థ ఎయిర్‌పోర్ట్‌లో వైసీపీ అక్రమాలను అడ్డుకోగలదా?

ఈ మధ్య విజయవాడ ఎయిర్ పోర్ట్‌లో జరిగిన అంతర్జాతీయ విమాన సర్వీసు ప్రారంభోత్సవం కార్య క్రమంలో వైసీపీ జెడ్పీటీసీ అక్కడ విధులు నిర్వహిస్తు న్న ఏసీపీని దుర్భాషలాడారు. బెదిరిస్తూ నువ్వెవడివి నన్ను ఆపటానికి అంటూ ఏసీపీని తోసుకుంటూ ఎయిర్‌పోర్ట్‌లోకి వెళ్లాడు. ఏపీలో పోలీసుల పరిస్థితి ఎంత దైన్యంగా ఉందో ఈ ఘటనే నిదర్శనం. ఇలాం టి పోలీసులు ఇక ఎయిర్‌పోర్ట్‌లో ఏం భద్రత కల్పిస్తా రు? ఎయిర్‌పోర్ట్‌లో ఏ1,ఏ2 సహా ఏ వైసీపీ నేత నైనా ఆపి తనిఖీలు నిర్వహించే సాహసం పోలీసులు చేయ గలరా? గతంలో బంగారం తరలిస్తూ ఓ ప్రభుత్వ అధికారి భార్య పట్టుబడితే ఇంతవరకు చర్యలు లేవు.

# జే ట్యాక్స్ వల్లే ఆక్వా రంగం కుదేలు

- బాబు హయాంలో యూనిట్ రూ.2 - ఇప్పుడు రూ.5.30
- ఒక్క పరిశ్రమ రాలేదు
- మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి, నవంబరు 17(చైతన్యరథం): జే ట్యాక్స్ వల్లే ఆక్వా రంగం ఇబ్బందులపాలవుతోందని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యధాతథంగా... రాష్ట్రంలో ఆక్వా రంగాన్ని జగన్మోహన్‌రెడ్డి సర్వనాశనం చేశారు. అనేక సంవత్సరాలుగా ఆక్వా రంగంపై ఆధారపడిన కోట్లాది మంది ప్రజలు నేడు రోడ్డున పడుతున్నారు. ఆక్వా రంగాన్ని నమ్ముకున్నవారు అధోగతిపాలవుతున్నారు. జె ట్యాక్స్ కోసం ఆక్వా రంగాన్ని తాకట్టు పెట్టడం అన్యాయం. ప్రభుత్వం సీడ్ యాక్టు తీసుకొచ్చింది. దానివల్ల నష్టమే తప్ప ఎటువంటి ఉపయోగం లేదు. ఎక్కడా కూడా నాణ్యమైన రొయ్య పిల్లలు(సీడ్) దొరకడంలేదు. జె ట్యాక్స్ కోసం రొయ్య పిల్లల(సీడ్) వ్యాపారులపై బెదిరింపులకు దిగుతున్నారు. ప్రతి హ్యాచరీ జే ట్యాక్సు కట్టాల్సి వస్తోంది. నాణ్యమైన సీడ్ రాని కారణంగా నేడు రొయ్యలు ఏదో ఒక వ్యాధితో చనిపోతున్నాయి. ఉత్పత్తి ఉన్నా ధరలు లేవు. మద్దతు ధర రూ.240 అని చెప్పి 210కి తగ్గించి గందరగోళం సృష్టించారు. 170 రూపాయలకు కొనడానికి కష్టంగా ఉంది. ఆక్వా ఎగుమతిదారులు సిండికేట్‌గా ఏర్పడి ఆక్వా రైతులను బెదిరిస్తున్నారు.

### జే ట్యాక్స్ కోసం అధిక నిబంధనలు

జే ట్యాక్స్ కోసం లేని పోని నిబంధనలు పెట్టారు. మార్కెట్ రేటును తగ్గించేశారు. అప్పులు చేసి తమ ఆస్తులు తాకట్టుపెట్టి పంట పండిస్తే అధికారుల వేధింపులను ఎదుర్కొనాల్సివస్తోంది. వైసీపీకి అధికారమిస్తే ఆక్వా రైతులతో ఆడుకుంటున్నారని రైతులు వాపోతున్నారు. ఏం ఉద్ధరించాలని మత్స్యశాఖపై సబ్ కమిటీలు వేశారు? కమిటీ సభ్యులైన బొత్స సత్యనారాయణ,



కొట్టు సత్యనారాయణ, సీదిరి అప్పలరాజులు ఏసీ రూముల్లో కూర్చొని వుంటే ఆక్వా రైతుల కష్టాలు ఎలా తెలుస్తాయి? మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు ఎనాడైనా ఫీల్డ్‌పైకి వెళ్లారా? రైతుల ఇబ్బందులు, కష్టాలు చూశారా? ఏసీ రూముల్లో కూర్చొని ధర నిర్ణయాలు తీసుకోవడం సరైన పద్ధతికాదు. ఎగుమతిదారులు రైతుల మెడమీద కత్తి పెట్టి ఆక్వా రైతులతో యాడ్స్ ఇప్పిస్తున్నారు.

యాడ్స్ ఇవ్వకపోతే మీ పంట బాగ లేదు, నాణ్యంగా లేదు అని వెనక్కి పంపుతున్నారు. మీ జె ట్యాక్స్ కోసం గతంలో రూ.14 వందలు ఉన్న ఫీడ్ కాస్ట్ రూ.26 వందలైంది. ఫీడ్ కాస్ట్ పెరిగిపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతులు జె ట్యాక్స్ కట్టలేకున్నారు. గతంలో ఏ ప్రభుత్వాలూ ఆక్వా రంగంపై నిబంధనలు విధించలేదు. ఏపీ ఆక్వా సీడ్ యాక్ట్ 36/2020ని ప్రభుత్వం తీసుకొచ్చింది. కొత్త కొత్త యాక్టులు తెచ్చి ఆక్వా రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితిని తీసుకొచ్చారు. అప్పులపాలై ఊళ్లొదిలి వెళ్లే పరిస్థితులు కల్పించారు. నాణ్యమైన సీడ్ రాదు, ఫీడ్ ధరలేమో పెరిగిపోతున్నాయి. కరెంటు బిల్లులు చూస్తేనే షాక్ కొట్టే పరిస్థితులు నేడు ఉన్నాయి.

### చంద్రబాబు హయాంలో యూనిట్ ధర రూ.2 - ఇప్పుడు రూ.5.30

గతంలో చంద్రబాబు హయాంలో విద్యుత్తు యూనిట్ ధర రెండు రూపాయలకు ఇస్తే, జగన్మోహన్‌రెడ్డి రూపాయిన్నరకే ఇస్తామని హామీ ఇచ్చారు. నేడుయూనిట్ కరెంటుకు 5రూపాయల 30 పైసలు చెల్లించవలసి వస్తోంది.

గతంలో పది వేల రూపాయలు వచ్చిన కరెంటు బిల్లు నేడు 40వేల రూపాయలు అవుతోంది. రైతులు ఎక్కడ నుంచి కట్ట గలరు? ఆక్వా జోన్,నాన్ ఆక్వా జోన్ అని విభజించి కరెంటు బిల్లులు దోచేస్తున్నారు. గతంలో చంద్రబాబు హయాంలో ఆక్వా, నాన్ ఆక్వా అనే తేడాలు చూడ కుండా అందరికీ రూ. 2కే కరెంటు ఇచ్చారు. ఆక్వా రంగాన్ని దెబ్బతీసేందుకు మంత్రులు కుట్రలు పన్ను తున్నారు. రొయ్య రైతుల జోలికి వస్తే పుట్టగతులుం డవని వేధింపుదారులు గ్రహించాలి. ఆక్వా రైతులను నేరస్థులను చూసినట్లు చూస్తున్నారు. వారిపై రెవెన్యూ అధికారుల వేధింపులు అధికమయ్యాయి.

### ఒక్క పరిశ్రమ రాలేదు

రాష్ట్రాన్ని నమ్మి ఒక్క పరిశ్రమ రాలేదు. మత్స్య శాఖలో సెంట్రల్ గవర్నమెంట్ ఫండింగ్ చాలా వుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి ఆక్వారంగాన్ని, మత్స్య శాఖను ప్రోత్సహించడానికి ఎన్ఎఫ్‌డీ నిధులు వస్తుంటాయి. 90శాతం సబ్సిడీతో అనేక పథకాలున్నాయి. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు అవ కాశాలున్నాయి. అయితే, రాష్ట్ర ప్రభుత్వం తన వంతు ఇవ్వదు. మత్స్య రంగానికి పదివేల రూపాయలు ఇస్తున్నానని చెబుతూ ఆక్వా రంగాన్ని సర్వనాశనం చేశారు.

గతంలో తెలు గుదేశం ప్రభుత్వం వారికి కావాల్సిన పడవలు, ఇంజ న్లు, బోట్లను సబ్సిడీతో ఇచ్చేది. జే బ్రాండ్స్ పెట్టి లిక్కర్ స్కామ్ చేసినట్లుగా ఆక్వా స్కామ్ చేస్తున్నారు. రాబోయే రోజుల్లో రైతులు పండించే ఈ పంటను కూడా రైతు భరోసా కేంద్రాల నుంచి సీడ్ సరఫరా చేస్తాం తాము చెప్పిన కంపెనీల వద్ద ఫీడ్ తీసుకోవాలన్న నిబంధనలు పెట్టినా పెడతారు. రొయ్యల దాణాలో ప్రొటీన్ లేని కారణంగా రొయ్యలకు వెయిట్ రావడంలేదు. మత్స్యశాఖకు న్యాయం జరగాలని తెలుగు దేశం పార్టీ పోరాడుతోంది. రైతుల నుంచి 240 రూపాయలకు ఆక్వాను కొనే వరకు ప్రభుత్వంపై పోరాడుతామని కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

---

ఫ్యాన్ పని అయిపోయిందని తెలిసి

# కత్తిని నమ్ముకుంటున్న వైసిపి నేతలు

## టిడిపి యువనేత నారా లోకేష్ మండిపాటు



అమరావతి(చైతన్యరథం), నవంబర్ 17: ఫ్యాన్‌ను నమ్ముకుంటే ఇక లాభం లేదని వైసిపి నేతలు కత్తిని నమ్ముకుంటున్నారని తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. సొంత బాబాయ్‌ని లేపేసిన జగన్‌రెడ్డికి ఏ మాత్రం తగ్గకుండా ఆ పార్టీనేతలు అరాచకాలకు పాల్పడుతున్నారు. తునిలో టిడిపి నేత పోల్నాటి శేషగిరిరావుపై వైసిపి గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. మంత్రి దాడి శెట్టి రాజా అవినీతి, అక్రమాల పై పోరాడినందుకే శేషగిరిరావుని హత్య చెయ్యాలని కుట్ర పన్నారు. ఈ ఘటన పై సమగ్ర విచారణ జరిపించాలి. దాడికి పాల్పడిన రౌడీ మూకలతో పాటు వెనుక ఉన్న సైకోలని కూడా కఠినంగా శిక్షించాలని లోకేష్ డిమాండ్ చేశారు.

---

## 1118 మంది రెడ్లకు పదవులిచ్చి కులపిచ్చి గురించి మాట్లాడటం ఏమిటి?

ఏ2 విజయసాయిరెడ్డికి ఎంఎస్ రాజు కౌంటర్



అమరావతి, నవంబరు 17 (చైతన్యరథం): మంత్రి మండలి, కార్పొరేషన్ పదవుల్లో 1118 మంది రెడ్లతో నింపేసిన లఫంగి జగన్‌రెడ్డి అని తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు మండిపడ్డారు. కుల పిచ్చితో చంద్రబాబు రాష్ట్రాన్ని మూడు దశాబ్దాలపాటు సర్వనాశనం చేశారని ఏ2 విజయ శాయిరెడ్డి విమర్శించడాన్ని ఆయన గురువారం ట్విటర్‌లో ఖండించారు. అన్నిస్థానాల్లో రెడ్లను నియమించిన వైసీపీ వారు ఇలాంటి మాటలు మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని పేర్కొన్నారు.

# జగన్‌రెడ్డిని వదిలించుకుంటేనే వ్యాపారులకు పీడవిరగడ!

## వీరుబాదుడు కార్యక్రమంలో వాణిజ్యవిభాగం నేత దూండీ రాకేష్




గుంటూరు (చైతన్యరథం), నవంబర్ 17: రాష్ట్రంలో ఇదివరకెన్నడూ లేనివిధంగా వ్యాపారులపై వేధింపులకు పాల్పడుతున్న జగన్ రెడ్డిని ఓడించడమే వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యకు ఏకైక పరిష్కార మార్గమని తెలుగుదేశంపార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దూండీ రాకేష్ పేర్కొన్నారు. బాదుడే బాదుడు - వ్యాపారులపై వీరబాదుడు కార్యక్రమంలో భాగంగా గుంటూరు పట్నంబజారులో నిర్వహించిన కార్యక్రమానికి దూండీ రాకేష్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి ప్రస్తుత సిఎం జగన్ మాదిరి వ్యాపారులను ఇబ్బందులు పెట్టలేదన్నారు. చిల్లర కొట్లో రెండుకిలోల బెల్లంఉంటే కేసురాసి వేధించిన ముఖ్యమంత్రిని ఇప్పటివరకు తాను చూడలేదన్నారు. సిఎం జగన్‌రెడ్డిని చూస్తే ఒక సైకో,తుగ్లక్ కలిస్తే ఎలా ఉంటుందో జగన్‌రెడ్డిని చూస్తే సరిపోతుందని దుయ్యబట్టారు. డి.మార్ట్, రిలయన్స్‌లను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న కారణంగా చిరువ్యాపారులు తీవ్రంగా దెబ్బతిన్నారని,60శాతం మంది ఇదే విషయాన్ని చెబుతున్నారన్నారు. కనీసం గుమాస్తాలకు జీతాలు కూడా చెల్లించలేక భార్యాభర్తలిద్దరూ షాపుల్లో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి మహమ్మద్ నజీర్, పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు చిట్టాబత్తిన చిట్టి బాబు, కనపర్తి శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వలివేటి కృష్ణ, మామిడి హరిప్రసాద్, ప్రధాన కార్య దర్శులు గూడూరు వెంకట్రావు,కొత్తూరి వెంకట్,గుమ్మడి గురుప్రసాద్, అధికారప్రతినిధులు ఈదర పూర్ణచందు, అర్వపల్లి ఆంజనేయులు, తటవర్తి వాసు, కోఆర్డినేషన్ విభాగం నేతలు మొహిద్దీన్, మహవీర్ జైన్, పోదిలి వాసు, కార్పొరేటర్ బాబు, గోళ్ల ప్రభా కర్,యల్లావుల అశోక్,దాసరి జ్యోతి, గుంటూరు పార్లమెంటు కోశాధికారి కొనకళ్ల సత్యం,గుంటూరు నియోజకవర్గ అధ్యక్షులు తలారి శేఖర్, అర్వపల్లి శ్రీను, మహిళానేతలు అన్నాబత్తుని జయలక్ష్మి, గుడిపల్లి వాణి, వజ్జా లక్ష్మి, మల్లిక తదితరులు పాల్గొన్నారు. వ్యాపారస్తులపై వీరబాదుడు కార్యక్రమంలో భాగంగా పట్నంబజారులో తిరుగుతూ వారికి కరపత్రాలు అందజేశారు. పట్నం బజారు కన్యాకపరమేశ్వరి అమ్మవారి గుడిదగ్గర పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తర్వాత పట్నం బజారు, బండ్లబజారు, ఏలూరు బజారు, బంగారం కొట్ల బజారు, పూల కొట్ల సెంటర్‌ల మీదుగా కార్యక్రమం కొనసాగింది.





# చేతకాదని తప్పుకుంటే ప్రాజెక్ట్‌ను నడిపేందుకు కార్మికులు సిద్ధం

## సిఎం జగన్‌కు కృష్ణపట్నం పవర్‌పై మాజీమంత్రి సోమిరెడ్డి సవాల్



నెల్లూరు(చైతన్యరథం), నవంబర్ 17: పాలించ మని అధికారం ఇస్తే ప్రతిష్టాత్మక ప్రభుత్వ ప్రాజెక్టు లను ప్రైవేటు పరం చేస్తారా అని తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మండిపడ్డారు. నెల్లూరులో చంద్ర మోహన్‌రెడ్డి గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... కృష్ణపట్నం పవర్ ప్రాజెక్టును నడపడం చేతకాదని జగన్‌రెడ్డి ఒప్పుకుంటే లాభాలతో నడిపేందుకు ఉద్యోగులే సిద్ధంగా ఉన్నారని సవాల్ విసిరారు. నష్టాలను చూపి అదానీకి అప్పగించే కుట్రలో భాగంగానే విజయసాయిరెడ్డి కంపెనీలతో 9 లక్షల టన్నుల నాసిరకమైన బొగ్గు సరఫరా చేశారని ఆరోపించారు. ప్రైవేటుకు అప్పగించే టెండర్ ప్రక్రియను ఉపసంహరించుకోవడంతో పాటు కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. వేలాది మంది త్యాగంతో వచ్చిన ప్రాజెక్టు ప్రైవేటు చేతుల్లోకి వెళుతుంటే లోకల్ మంత్రికి పట్టదా అని ప్రశ్నించారు. శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ ప్రాజెక్టును అదానీకి అప్పగించడానికి 22న టెండర్లు పిలుస్తున్నారు. ఆన్ లైన్ లో ఎవరు టెండర్ దాఖలు చేసినా ఒక్క అదానీనే కంపెనీ క్వాలిఫై అవుతుందనేది నగ్నసత్యం. జగనన్న రాజ్యంలో ఆయన్ని కాదని ఎవరూ ధైర్యం చేసే టెండర్ వేసే ప్రసక్తే లేదు. అదానీతో జగనన్నకు ఇప్పటికే ఒప్పందం జరిగిపోయింది. వేల మంది నిర్వాసితుల త్యాగం గురించి ఒక్క క్షణం ఆలోచించే తీరికకూడా స్థానిక మంత్రికి లేకుండా పోయిందన్నారు. ఒక పక్క విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఇక్కడ జెన్‌కోను ప్రైవేటుపరం ముఖ్యమంత్రి రెండునాల్కల ధోరణికి నిదర్శనం. జగనన్న తీరుతో ఆర్టీపీపీ, వీటీపీఎస్, జెన్ కో ఉద్యోగులందరూ తిరగబడే పరిస్థితి నెలకొంది. రెగ్యులర్ అయిన 39 మంది పులివెందుల వాసులు త్యాగమూర్తులా.. పులివెందులవారితోపాటు 1100మందిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఎం.మోహన్‌రావుతో పాటు చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, బొమ్మి సురేంద్ర, కె.అజయ్ కుమార్, కె.రాంబాబు, పి.యానాదయ్య, గోగుల శ్రీనివాసులు, సీహెచ్ ఆదిశేషయ్య, ఎ.అనిల్, సునీల్, ధనుంజయ, నాగార్జున, శ్యాంప్రసాద్, పి.మోహన్ రావు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మీ నిర్వాకం వల్లే తెలంగాణాకు జాకీపరిశ్రమ!

**కమీషన్ల కోసం బెదిరింపులవల్లే పరారైపోయారు ● వేలాది మందికి ఉద్యోగాల కల్పన మృగ్యమైంది ● ఇప్పుడేం సమాధానం చెబుతారు ప్రకాశ్ రెడ్డీ?**

**సీఎం, పరిశ్రమల మంత్రికి లేఖ రాసినా ప్రయోజనం లేదు ● జాకీ పరిశ్రమ వెళ్లిపోవడంపై మాజీ మంత్రి పరిటాల సునీత ఆవేదన**

రాప్తాడు (చైతన్యరథం), నవంబర్ 17: రాప్తాడు నియోజకవర్గంలో వేలాది మందికి ఉద్యోగాలు కల్పించాల్సిన జాకీ పరిశ్రమ.. ఇప్పుడు తెలంగాణకు పోయిందని మాజీ మంత్రి పరిటాల సునీత ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఎంతో కష్టపడి రాప్తాడు లాంటి ప్రాంతానికి పరిశ్రమ తీసు కొస్తే.. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి, అతని సోదరుల బెదిరిం పుల కారణంగా అది తెలంగాణకు వెళ్లిపోయిందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. 2018లో తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో రాప్తాడు సమీపంలో 200 కోట్ల రూపాయలతో జాకీ కంపెనీ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. ఏపీఐఐసీ ద్వారా 26 ఎకరాలు భూసేకరణ కూడా చేశారు. 10వేల మంది మహిళలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించే నిమిత్తం పరిశ్రమ పనులు ప్రారంభమయ్యాయి. జాకీ కంపెనీ వారు కాంపౌండ్ వాల్ నిర్మించి యంత్ర సామగ్రిని దిగుమతి చేసుకున్న సమయంలో 2019 ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత పర్సెంటేజ్ కోసం పరిశ్రమ నిర్వాహకులను బెదిరించారని పరిటాల సునీత ఆరోపించారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి, అతని సోదరులు 15 కోట్లు



పర్సంటేజీ లు ఇవ్వాలని జాకీ కంపెనీ ప్రతినిధులను బెదిరించడంతో వారు 2020సంవత్సరంలో తమ సామాగ్రిని తీసుకొని ఇక్కడి నుంచి బయట రాష్ట్రాలకు వెళ్లిపోయారన్నారు. ఇప్పుడు అదే పరిశ్రమ, అదే యూనిట్ ను 290 కోట్ల పెట్టుబడితో జాకీ బ్రాండ్ పరిశ్రమ పేరుతో తెలంగాణలో ఏర్పాటుకు ముందుకొచ్చింది. ఈ పెట్టుబడుల ద్వారా రెండు యూనిట్లను కంపెనీ నెలకొల్పనుంది. వీటి ద్వారా సుమారు 7,000 మంది స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని అంచనా వేస్తున్నారు. తాము మొదటి నుంచి ఇది జరుగుతుందని చెబుతున్నామని.. అయినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. చివరకు ముఖ్యమంత్రికి, అప్పటి పరిశ్రమల శాఖ మంత్రి గౌతంరెడ్డికి లేఖలు కూడా రాశామన్నారు. అయినా వారి నుంచి స్పందన రాలేదన్నారు. అందుకే ఇవాళ ఆ కంపెనీ తెలంగాణకు వెళ్లిపోయిందన్నారు. ఈ పరిశ్రమ వచ్చి ఉంటే ఇప్పటికే రాప్తాడు ప్రాంతం మరో కియాలా మారేదన్నారు. సుమారు 10వేల మందికి ఉపాధి అంటే చిన్న విషయం కాదని.. ఇది నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేసిన ద్రోహం అన్నారు. పైగా ఇప్పుడు గార్మెంట్స్ పరిశ్రమలను తీసుకొస్తామని హడావుడి చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జిల్లాలో ఒక పరిశ్రమ కూడా ఏర్పాటు కాలేదన్నారు. వైసీపీ నాయకులు బెదిరింపులకు ఉన్న పరిశ్రమలు కూడా వెళ్లి పోతున్నాయని.. ఫలితంగా అనంతపురం జిల్లాలో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నిర్వాకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతం చేస్తామని సునీత పేర్కొన్నారు.

# ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

**తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ● మంగళగిరి నియోజకవర్గంలో బాదుడే బాదుడు**

మంగళగిరి (చైతన్యరథం), నవంబర్ 17: మంగళగిరి పట్టణ 17 వ వార్డు, దిగుడు బావి సెంటర్ దగ్గర నుండి బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు దామర్ల రాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ, జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత పెరిగిన నిత్యవసర సరుకులు వ్యత్యాసాన్ని వివరిస్తూ, ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ.. ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని హామీలు వర్షం కురిపించిన జగన్ మాటలు నమ్మి ఓట్లు వేసిన ప్రజలు, వైసీపీ ప్రభుత్వ బాదుడుతో పశ్చాతాపం చెందుతున్నారని అన్నారు. టిడిపి నేతలు వార్డులో పర్యటించి ప్రజలు సమస్యలు తెలుసుకున్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం మూడేళ్ల పాలనలో భవన నిర్మాణ కార్మికులతో పాటు, ఇతర కార్మికులకు పనులు లేక పని దినాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ధరలు పెంచి సామాన్య, మధ్య తరగతి ప్రజల నడ్డివిడిచారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి, తెలుగుదేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, 17వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు తేలు వెంకటేశ్వరరావు, నక్క రాజశేఖర్,



పట్టణ కమిటీ కార్యదర్శులు కొదమల సురేష్ (సైమన్,) భైరబోయిన శ్రీనివాసరావు, నియోజవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ ఇబ్రహీం, అధికార ప్రతినిధి షేక్ నాగుల్ మీరా, పట్టణ బీసీ సెల్ అధ్యక్ష కార్యదర్శులు వాకా మాధవరావు, మల్లెల నాగయ్య, నియోజకవర్గ టీఎన్టియుసి కార్యనిర్వహణ కార్యదర్శి చందోలు కిరణ్ కుమార్, చింతా వెంకటేశ్వరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, ఉపాధ్యక్షుడు అన్నం నాగబాబు, పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సింహాద్రి రామారావు, కార్యనిర్వహణ కార్యదర్శి వనమా సురేష్, నియోజకవర్గ అంగనవాడి కార్యనిర్వహణ కార్యదర్శి దివి లక్ష్మి, ఆరో వార్డు పార్టీ ప్రధాన కార్యదర్శి తాడిబోయిన వెంకటేశ్వరరావు, 23వ వార్డు అధ్యక్షులు నూతక్కి మోహన్ రావు, 26 వార్డు అధ్యక్షులు వద్దంటి గాంధీ, తమ్మిశెట్టి హరికృష్ణ ,షేక్ హుస్సేన్ కొత్తపేట, వాసిరెడ్డి శివప్రసాద్, దివి పిచ్చయ్య 17వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ అంజుమన్ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాబు, అందే వెంకటేశ్వరావు, పాలడుగు ఏసు, షేక్ అజ్రత్ అలీ, షేక్ అబ్దుల్ సత్తార్, కాట్రు రవికుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# జాతీయం
## NATIONAL NEWS

### పిటిషన్‌పై పిటిషన్ దాఖలు చేసినందుకు
# జరిమానా విధించిన అలహాబాద్ హైకోర్టు
### యోగికి సీఎంగా కొనసాగే అర్హతలేదని డాక్టర్ ఫరూఖీ పిటిషన్

లక్నో, నవంబరు 17: పిటిషన్‌పై పిటిషన్ దాఖలు చేసిన ఓ పిటిషనర్‌కు అలహాబాద్ హైకోర్టు గురువారం రూ.11 వేలు జరిమానా విధించింది. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా యోగి అదిత్యనాథ్ కొనసాగడాన్ని ప్రశ్నిస్తూ డాక్టర్ ఎం.ఇస్మాయిల్ ఫరూఖీ దాఖలుచేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు కొట్టివేసింది.తప్పుడు అవగాహనతో, అల్పమైన పిటిషన్‌ను దాఖలు చేసినందుకు పిటిషనర్‌కు రూ.11వేలు జరిమానా విధించింది. జస్టిస్ అట్టావు రహమాన్ మసూదీ,జస్టిస్ ఓం ప్రకాశ్ శుక్లాలతో కూడి ద్విసభ్య ధర్మాసనం ఈ జరిమానా విధించింది.



డాక్టర్ ఫరూఖీ గతంలో దాఖలు చేసిన ఇటువంటి పిటిషన్‌ను ఈ ఏడాది ఆగస్టులో తోసిపుచ్చిన విషయాన్ని హైకోర్టు గుర్తు చేసింది. మళ్లీ మరొక పిటిషన్‌ను దాఖలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రూ.11 వేలు చెల్లించాలని పిటిషనర్‌ను ఆదేశించింది. కోర్టు సమయాన్ని, ప్రజాధనాన్ని వృథా చేసే హక్కు ఎవరికీ లేదని తెలిపింది. న్యాయస్థానాల సమయాన్ని, ప్రజాధనాన్ని అపరిమితంగా పీల్చేసే హక్కు కక్షిదారులకు లేదని న్యాయస్థానాలు ఎప్పటికప్పుడు చెప్తున్నాయని ధర్మాసనం గుర్తుచేసింది. న్యాయస్థానాలను సులువుగా ఆశ్రయించగలిగే అవకాశాన్ని తప్పుడు అవగాహనతో అల్పమైన పిటిషన్లను దాఖలు చేయడానికి లైసెన్సుగా వాడుకోకూడదని స్పష్టం చేసింది. రెండు సందర్భాల్లో విలువైన సమయాన్ని ఈ కోర్టు ఖర్చు చేసిందని తెలిపింది. అందువల్ల ఖర్చుల క్రింద పిటిషనర్ జరిమానా చెల్లించాలని ఆదేశించింది.ఈ సొమ్మును నాలుగు వారాల్లోగా రాష్ట్ర న్యాయసేవల అథారిటీకి చెల్లించాలని తెలిపింది.

యోగి ఆదిత్యనాథ్ ఎన్నికల్లో పోటీ చేసినపుడు దాఖలు చేసిన అఫిడవిట్ ఎన్నికల నిర్వహణ నిబంధనలు, 1961లోని రూల్ 4ఏకు అనుగుణంగా లేదని పిటిషనర్ ఆరోపించారు. యోగి ఎమ్మెల్యేగా ఎన్నికవడం చట్టబద్ధం కాదని, అంతేకాకుండా ఆయన ముఖ్యమంత్రిగా నియమితులయ్యారని, భారత రాజ్యాంగంలోని అధికరణ164(4) దృష్ట్యా ఆయనను ఆ పదవిలో కొనసాగించరాదని కోరారు. ఓ మంత్రి వరుసగా ఆరు నెలలపాటు రాష్ట్ర చట్టసభల్లో సభ్యుడు కాకపోతే, ఆ ఆరునెలలు ముగిసిన వెంటనే తన పదవిని కోల్పోతారని ఈ అధికరణ చెప్తోందన్నారు. యోగి దాఖలు చేసిన అఫిడవిట్ సరైన విధంగా లేదనందున ఎమ్మెల్యేగా ఆయన ఎన్నిక చట్టబద్ధం కాదన్నారు. 2022 సెప్టెంబరు 25తో ఆరు నెలల గడువు ముగిసిందని, కాబట్టి ఆయన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా కొనసాగేందుకు అర్హుడు కాదని తెలిపారు.

ఈ వాదనపై హైకోర్టు స్పందిస్తూ, రిట్ పిటిషన్ ముసుగులో పిటిషనర్ వాస్తవంగా గోరఖ్‌పూర్ అర్బన్ శాసన సభ నియోజకవర్గం నుంచి యోగి ఆదిత్యనాథ్ ఎన్నికను సవాల్ చేస్తున్నారని పేర్కొంది. ఎన్నికను సవాల్ చేయాలంటే ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని నిబంధనల ప్రకారం హైకోర్టులో ఎన్నికల పిటిషన్‌ను దాఖలు చేయవచ్చునని తెలిపింది. ప్రస్తుత పిటిషనర్ డాక్టర్ ఫరూఖీ ఈ నియోజకవర్గంలో ఓటరు కాదని, అదేవిధంగా ఆయన ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి కూడా కాదని తెలిపింది. అందువల్ల ప్రస్తుత పిటిషన్‌ను దాఖలు చేసే యోగ్యత, హక్కు ఆయనకు లేదని ధర్మాసనం పేర్కొంది.



### రాజీవ్ హత్య కేసు సమీక్షించాలని
# సుప్రీం కోర్టులో కేంద్రం పిటిషన్

న్యూఢిల్లీ, నవంబరు 17: భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యకేసులో ఆరుగురు దోషులను విడుదల చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాలుచేసింది. దోషులకు ఉపశమనం కల్పిస్తూ జారీ చేసిన ఆదేశాలను సమీక్షించాలని సుప్రీంకోర్టులో కేం ద్రం పిటిషన్ వేసింది. ఈ కేసుకు సంబంధించి కోర్టు జారీ చేసిన ఆదేశాలు లోపభూయిష్టంగా ఉన్నాయని, దోషులను విడుదల చేయడంపై వాదనలు వినిపించేందుకు అనుమతి ఇవ్వాలని కేంద్రం విజ్ఞప్తిచేసింది. తగిన వాదనలు కూడా వినిపించే అవకాశం ఇవ్వకుండా దోషులను విడుదల చేయడమంటే సహజ న్యాయ సూత్రాల ఉల్లంఘించినట్లేనని కేంద్రం పేర్కొంది. న్యాయాన్ని నీరుగార్చినట్లేనని తెలిపింది.దేశం జన స్రవంతి, శాంతి, సామరస్యం, నేర న్యాయ వ్యవస్థపై తీవ్ర పరిణామాలు చూపే ఈ తరహా కేసులో కేంద్ర ప్రభుత్వ సహాయం చాలా ముఖ్యమని వివరించింది. కాగా, రాజీవ్ హత్య కేసులో జీవితకాల శిక్ష అను భవిస్తున్న ఆరుగురు దోషులు నళిని, మురు గన్, సంథాను,రాబర్ట్ పయాస్, జయకుమార్‌లకు జైలు శిక్ష నుంచి విముక్తి కల్పిస్తూ గతవారమే సుప్రీంకోర్ట్ ఆదే శాలిచ్చింది. ఇతర ఏ కేసుల్లోనూ అవసరం లేకుంటే దోషులందరినీ విడుదల చేయవచ్చునని పేర్కొంది.దాంతో దాదాపు 30 ఏళ్ల తర్వాత దోషులంతా జైలు నుంచి విడుదలైన విషయం తెలిసిందే.

### విద్యార్థినులు పడవలో స్కూల్‌కు వెళ్లడంపై
# పంజాబ్ ప్రభుత్వానికి ఎన్ హెచ్ఆర్ సీ నోటీస్

ఫిరోజ్‌పూర్ (పంజాబ్), నవంబరు 17: ఇద్దరు విద్యార్థినులు పడవలో పాఠశాలకు వెళ్లడంపై పంజాబ్ ప్రభుత్వానికి జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్ఆర్‌సీ) గురువారం నోటీసులుజారీ చేసింది. స్కూల్‌కు వెళ్లడానికి ఇద్దరు అమ్మాయిలు పడవలో సట్లెజ్ నది దాటుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఎన్‌హెచ్ఆర్‌సీ ఈ నోటీసులు జారీ చేసింది.



ఆ వీడియోను ఎన్‌హెచ్ఆర్‌సీ సుమోటోగా తీసుకుంది. "సట్లెజ్ నది చుట్టుపక్కల గ్రామాల్లోని పిల్లలకు సరైన విద్యావసతులులేవు. అమ్మాయిలకు భద్రత,వాళ్లను కాపాడడం రాష్ట్రప్రభుత్వం బాధ్యత"అని పేర్కొంది. ఈసంఘటనపై వెంటనే నివేదికఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. ఆ విద్యార్థినులు సట్లెజ్ నది దాటకుండా దగ్గర్లో స్కూల్ ఏర్పాటు చేయడం లేదా ప్రభుత్వమే ఒక పడవని నడపడం వంటివి చేయాలని ఎన్‌హెచ్ఆర్‌సీ సూచించింది.

ఫిరోజ్‌పూర్ పట్టణానికి దగ్గర్లోని కలువర గ్రామం భారతదేశం-పాకిస్థాన్ సరిహద్దులో ఉంటుంది. ఊరుకి మూడువైపులా సట్లెజ్ నది ప్రవహిస్తూ ఉంటుంది. నాలుగోవైపు పాకిస్థాన్ సరిహద్దు. ఇక్కడి విద్యార్థినులు ఏడు నుంచి పదో తరగది చదవాలంటే పొరుగున ఉన్న గట్టి రాజొకే ఊరికి వెళ్లాలి. ఈ గ్రామానికి చెందిన కరీనా కౌర్(12 ఏళ్లు), కిర్నా రాణి(13 ఏళ్లు) పడవలో కొంతదూరం వెళ్లి, అక్కడ నుంచి 4 కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాలి. ప్రమాదమని తెలిసినా ఈ ఇద్దరు అమ్మాయిలు పడవ సాయంతో సట్లెజ్ నది దాటేందుకు సాహసం చేశారు. ఈ గ్రామం నుంచి కరీనా కౌర్, కిర్నా రాణి మొదటిసారిగా సట్లెజ్ నది దాటి సెకండరీ స్కూల్‌కి వెళ్తున్న అమ్మాయిలు.




# యుకెలో పన్నుల పెంపు నిర్ణయం

## సంక్షోభం నుంచి గట్టెక్కించడానికేనని ఆర్థికమంత్రి ప్రకటన



లండన్: బ్రిటన్‌లో నెలకొన్న ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించేందుకు రిషి సునాక్ ప్రభుత్వం కఠిన నిర్ణయాలకు సిద్ధమైంది. ఇందులో భాగంగా బడ్జెట్ ప్రణాళికా ఖర్చులు తగ్గించడంతోపాటు పన్నులు పెంచుతున్నట్లు యుకె ఆర్థికమంత్రి ప్రకటించారు. పెరుగుతున్న ధరలు ప్రజల వేతనాలను మరింత క్షీణింపజేస్తాయని, ఏప్రిల్ 2024 నాటికి జీవన ప్రమాణాలు 7% తగ్గుతాయని బ్రిటన్ బడ్జెట్ వాచ్ డాగ్ పేర్కొంది. బ్రిటీష్ ఆర్థిక మంత్రి జెరెమీ హంట్ గురువారం బడ్జెట్ ప్రణాళికలో పన్ను పెంపుదల, కఠినమైన ప్రభుత్వ వ్యయ పరిమితిని ప్రకటించారు, మాజీ ప్రధాని లిజ్ ట్రస్ దేశం యొక్క ఆర్థిక ఖ్యాతిని దెబ్బతీసిన నేపథ్యంలో ఇటువంటి కఠిన నిర్ణయాలు తప్పవని హంట్ తెలిపారు. పబ్లిక్ ఫైనాన్స్ సమస్య పరిష్కరించడానికి 55 బిలియన్ పౌండ్ల ప్రణాళికను వివరిస్తూ ఇందులో దాదాపు సగం మొత్తాన్ని పన్ను పెంపుదలద్వారా భర్తీచేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే మాంద్యంలో ఉందని, ఈ సంవత్సరం సగటు ద్రవ్యోల్బణం అంచనా 7.4నుంచి 9.1% వరకు ఉన్నందున, తాజాచర్యలతో వచ్చే ఏడాది తగ్గిపోతుందని హంట్ చెప్పారు. బ్రిటన్ బడ్జెట్ వాచ్‌డాగ్ తాజా బడ్జెట్ ప్రతిపాదనలపై స్పందిస్తూ పెరుగుతున్న ధరలు ప్రజల వేతనాలను మరింత క్షీణింపజేస్తాయని, ఏప్రిల్ 2024నాటికి జీవన ప్రమాణాలు 7% తగ్గుతాయని పేర్కొంది. మిలియన్ల మంది బ్రిటన్లు ఇప్పటికే ఖర్చుతో పోరాడుతున్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో పన్నుభారం జిడిపిలో 37.1%ని తాకుతుంది. ఇది రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత గరిష్టస్థాయి. 2019-20 సంవత్సరంలో ఒబిఆర్ 33.1% శాతంగా ఉండగా, అది తాజా పన్నుల పెంపుతో 37.1శాతాన్ని తాకనుంది. నిన్నటి ద్రవ్యోల్బణం గణాంకాలు చూసిన తర్వాత దానిని తగ్గించడానికి మేము అవిశ్రాంత పోరాటాన్ని కొనసాగించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇందులో ప్రభుత్వఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించాలనే ముఖ్యమైన నిబద్ధత కూడా ఉందని పార్లమెంటులో తెలిపారు.

### అక్టోబర్‌లో ద్రవ్యోల్బణం 11.1శాతం

ఇదిలావుండగా అక్టోబర్ నెలలో బ్రిటన్‌లో ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరింది. గత 41సంవత్సరాల్లో ఇదివరకెన్నడూ లేనివిధంగా ద్రవ్యోల్బణం 11.1శాతానికి చేరింది. హంట్ పార్లమెంటులో తమ నిర్ణయాన్ని వెల్లడించాక స్టెర్లింగ్ డాలర్‌తో పోలిస్తే దాదాపు 1%, యూరోతో పోలిస్తే0.2% తగ్గింది. బడాపెట్టుబడిదారులు,ఇతర పెద్ద ఆర్థికవ్యవస్థలు ఊహించిన దానికంటే చాలా తీవ్రమైన ప్రభావం కనిపించింది. యుకె తాజా ఆర్థిక ప్రణాళికపై ప్రజల్లో ఆందోళన ఉంది. దీనివల్ల దీర్ఘకాలిక వృద్ధి అవకాశాల ఉంటాయా, లేదా అన్నదే తమ ముందున్న ప్రశ్న అని హార్గ్రీవ్స్ లాన్స్ డౌన్ సీనియర్ మార్కెట్ విశ్లేషకుడు సుసన్నా స్ట్రీటర్ చెప్పారు.

# మరోమారు హౌస్‌లో నాయకత్వం కోరుకోవడం లేదు!

## యుఎస్ సెనెట్ స్పీకర్ నాన్సీ పెలోసి



వాషింగ్టన్: తదుపరి కాంగ్రెస్‌లో తాను మరోమారు నాయకత్వాన్ని కోరుకోవడం లేదని యుఎస్ హౌస్ స్పీకర్ నాన్సీ పెలోసి తెలిపారు. 2018లో నాన్సీ పెలోసి స్పీకర్‌గా తన సమయాన్ని కేవలం నాలుగు సంవత్సరాలకు పరిమితం చేయడానికి అనధికారిక ఒప్పందం చేసుకున్నారు. మధ్యంతర ఎన్నికల తర్వాత దిగువ ఛాంబర్‌పై డెమొక్రాట్లు నియంత్రణ కోల్పోయిన తరువాత ఆమె స్పందిస్తూ వచ్చే కాంగ్రెస్‌లో పార్టీ నాయకత్వ స్థానానికి తిరిగి ఎన్నిక కాబోనని గురువారం చెప్పారు. గత వారం మధ్యంతర ఎన్నికల తర్వాత హౌస్‌లో డెమొక్రాట్లు తమ మెజారిటీని కోల్పోయారు. ప్రస్తుతం మైనారిటీ నాయకుడు కెవిన్ మెక్‌కార్తీ ఛాంబర్‌లో రిపబ్లికన్ నియంత్రణలో స్పీకర్ కావడానికి ఆసక్తి చూపుతున్నారు. యుఎస్ అధ్యక్షుడు జో బిడెన్ ప్రతినిధుల సభలో మెక్‌కార్తీ మెజారిటీని సాధించినందుకు అభినందించారు. అమెరికన్ ప్రజలకు సత్ఫలితాలను అందించడానికి తన రాజకీయ ప్రత్యర్థులకు సహకరిస్తానని బిడెన్ పేర్కొన్నారు. హౌస్ మెజారిటీని గెలుచుకున్న రిపబ్లికన్లకు లీడర్ కెవిన్ మెక్‌కార్తీని నేను అభినందిస్తున్నాను, మెరుగైన పాలనా ఫలితాలను అందించడానికి హౌస్ రిపబ్లికన్‌లతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని బిడెన్ బుధవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. రిపబ్లికన్ లేదా డెమొక్రాట్ లలో ఎవరితోనైనా నేను కలిసి పని చేస్తాను, వారికి ఫలితాలను అందించడానికి నాతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. యుఎస్ భవిష్యత్తు రాజకీయ చట్రంలో చిక్కుకుపోవడంతో ఫెడరల్ ప్రభుత్వం తమ కోసం మంచిపనులు చేయాలని అమెరికన్ ప్రజలు కోరుకుంటున్నారని బిడెన్ అన్నారు. ప్రతినిధుల సభలో డెమొక్రాట్‌ల నుండి రిపబ్లికన్‌లకు అధికారాన్ని అప్పగించేందుకు తగిన ఆదేశాలిచ్చారు. యుఎస్ కాంగ్రెస్ సభ్యుడు మైక్ గార్సియా ఎన్నిక విజయం బుధవారం సాయంత్రం నిర్ధారించారు. రిపబ్లికన్లు కనీసం 218 సీట్లు సాధించడం ద్వారా కాంగ్రెస్ దిగువ ఛాంబర్‌లో మెజారిటీని గెలుస్తారని అంచనా వేసినప్పటికీ, మధ్యంతర ఎన్నికల తర్వాత డెమొక్రాట్లు సెనేట్‌లో మెజారిటీని నిలుపుకున్నారు.

ఈ అంతస్తులో నిలబడి శాన్ ఫ్రాన్సిస్కో ప్రజల కోసం మాట్లాడటం కంటే నాకు గొప్ప అధికారిక గౌరవం లేదు. సభలో సభ్యునిగా నేను దీన్ని కొనసాగిస్తానని పెలోసి ఛాంబర్ ఫ్లోర్‌లో చేసిన వ్యాఖ్యానించారు.

కొత్త తరం డెమోక్రటిక్ కాకస్‌కు నాయకత్వం వహించాల్సిన సమయం ఆసన్నమైందని పెలోసి తెలిపారు. 2018లో పెలోసి స్పీకర్‌గా తన సమయాన్ని కేవలం నాలుగు సంవత్సరాలకు పరిమితం చేయడానికి అనధికారిక ఒప్పందం చేసుకున్నారు.

# నవరత్నాల పేరుతో నవ మోసాలు : గన్ని వీరాంజనేయులు

● గుణపర్రులో బాదుడే బాదుడు



ఏలూరు (చైతన్యరథం) నవంబరు 17: ఒక్క ఛాన్స్ అని చెప్పి ప్రజలను జగన్‌రెడ్డి నిలువునా ముంచేశారని ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు వ్యాఖ్యానించారు. గుణపర్రు, మండలపర్రు గ్రామాలలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. గుణపర్రులో 78 లక్షలతో డ్రైన్‌పై బ్రిడ్జ్ మంజూరు చేస్తే దానిని నిర్మించడం స్థానిక వైసీపీ నేతలకు చేతకాలేదన్నారు. పాత బకాయిలు ఇవ్వకుండా వరి రైతులను నట్టేట ముంచిన జగన్ రెడ్డి, పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయలేకపోవడం చేతగానీతనానికి నిదర్శనమన్నారు. ఈ ప్రాంతాలలో ఆక్వారంగం ఎంతో అభివృద్ది చెందిందని, నేడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు ఆక్వారంగం విలవిలాడు తోందన్నారు. ఒకవైపు పెరిగిన ఖర్చులు, అధిక కరెంటు బిల్లులు, అమ్ముదామంటే సరైన ధర లభించకపోవడంతో రైతులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని అన్నారు. నవరత్నాలు అందరికి ఇస్తానని చెప్పిన జగన్‌రెడ్డి ఇప్పుడు కొందరికే ఇస్తూ బిల్డప్‌లు ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ మీరా, మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ముత్యాల స్వామి, పొట్నూరు సింహాచలం, సంబంగి రంగారావు, మండలపర్రు బుజ్జి, గుణపర్రు కాకులపాటి సుబ్బారావు, అంబళ్ళ విజయ్ భాస్కర్, క్రొవ్విడి లెనిని, క్రొవ్విడి గఫర్ ఖాన్, క్రొవ్విడి విజయ్ కుమార్, అంబళ్ళ నాగబాబు, వేముల బాల శంకర్, అడ్డాద రగు, పత్తేపురం నెహ్రూ, తోకలపల్లి ఘంసల ఆదినారాయణ, అముదాలపల్లి రవికుమార్, బాబూరావు, పాపోలు మురళీ, గవర వీర్రాజు, యర్రంశెట్టి కృష్ణ, ఆదిరెడ్డి చంద్రరావు, సిద్దాపురం చంద్రరావు మరియు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పెన్ పవర్‌ను కాలరాస్తున్న ప్రభుత్వం

● ప్రశ్నిస్తున్న జర్నలిస్టులపై అక్రమ కేసులు పెడతారా? : జి.వి, చదలవాడ



పల్నాడు (చైతన్యరథం) నవంబరు 17: పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి.వి ఆంజనేయులు గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైసిపి ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదని, పాలన అస్త వ్యస్తంగా, అవినీతి దోపిడీయే పరాకాష్ఠగా తయారైందని, అనేక సంక్షేమ పథకాలు రద్దు చేశారని, అదే విధంగా వైసిపి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కనీసం వారికి అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు కూడా ఇవ్వలేదన్నారు. వార్తల కవరేజ్ కై నిత్యం ఎదోఒక ప్రాంతానికి వెళ్లే కెమెరామెన్లకు అక్రిడేషన్లు లేక జర్నలిస్టులు ఫీల్డ్‌లో ఇబ్బందులకు గురవుతున్నారని, కోవిడ్‌తో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు నేటికీ ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆర్థిక సహాయం అందలేదన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు చేసే అక్రమాలను జర్నలిస్టులు ప్రశ్నిస్తే వారిని భయ భ్రాంతులకు గురి చేస్తూ, వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. జర్నలిస్టులకు ఉన్న స్వేచ్ఛని, వారికి ఉన్న పెన్ పవర్‌ను ఈ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ ఈ వైసిపి ప్రభుత్వం జర్నలిస్టులను పట్టించుకోవటం లేదని, వారికి ప్రభుత్వం నుంచి అందించాల్సిన అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు, ఇన్సురెన్సులు కూడా ఇవ్వటం లేదని, రాబోయే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తుందని, అధికారం రాగానే జర్నలిస్టులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్‌బాబు, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి మన్నాన్ షరీఫ్, పల్నాడు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, కార్యనిర్వాహక కార్యదర్శి కోసూరి వీర రాఘవులు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు కోట నాయక్, జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు గోరంట్ల హనుమంతరావు, తెలుగుయువత నాయకులు రఫీ, లీగల్ సెల్ నాయకులు అబ్బూరి ఏడు కొండలు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం కారణంగానే బాలుడు మృతి

● అక్రమ మైనింగ్ కారణంగానే కూలుతున్న ఇళ్లు...

● బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని పంతగాని ప్రసాద్ ఆందోళన



రైల్వేకోడూరు (చైతన్యరథం) నవంబరు 17: ఓబులవారిపల్లి మండలం అగ్రహారం గ్రామంలో గత బుధవారం రాత్రి 8:30 గంటల సమయంలో ఇంటి గోడకూలి పి. ఈశ్వర్ అనే మూడేళ్ల బాలుడుపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అగ్రహారం గ్రామ సమీపంలో మంగంపేట బైరైటీస్ గనిలో డ్రిల్లింగ్ బ్లాస్టింగ్‌లు చేయడం వలన గ్రామంలో అనేక ఇళ్లు ధ్వంసమౌతున్నాయని అన్నారు. బ్లాస్టింగ్ పనులకు బీటలు, నెర్లు వచ్చి ఇంటి గోడ కూలి బాలుడు చనిపోయాడని ఘటనపై అధికారులు స్పందించాలని టీడీపీ సాంస్కృతిక శాఖ అధ్యక్షుడు పంతగాని నరసింహా ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగంపేట బైరైటీస్ గనుల్లో చేపట్టే తవ్వకాలకు స్థానిక గ్రామాల్లోని ఇళ్లు కూలిపోతున్నాయని వీటిపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చినా అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదని, వారి నిర్లక్ష్యం కారణంగానే నేడు బాలుడు మృతి చెందాడని అన్నారు. ఘటనపై అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీఎమ్‌డీసీ కార్యాలయం వద్ద పంతగాని నరసింహా ప్రసాద్ టీడీపీ శ్రేణులతో కలిసి ఆందోళన నిర్వహించారు. చనిపోయిన బాలుడి కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. బాలుడి అంత్యక్రియలకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేసిన ఆయన బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఫ్లెక్సీలు చూస్తేనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు వణుకు

జగ్గయ్యపేట (చైతన్యరథం) నవంబర్ 17: అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రబాబు పేరు వింటేనే భయపడి పోతున్నారని, ఆయన ఫోటోలు, ఫ్లెక్సీలు, హోర్డింగులు చూస్తుంటే నిద్ర కూడా పట్టడం లేదని, జగ్గయ్యపేటలో చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు వచ్చిన అశేష జన వాహిని చూసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఏమి చేయాలో పాలు పోక ఫ్యూచర్ సీన్ ఏమిటో అర్థమై ఇలాంటి పిచ్చిపిచ్చి పనులు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నేతలు మండిపడ్డారు. గురువారం మాజీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య నివాసంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు కన్నెబోయిన రామలక్ష్మి, కౌన్సిలర్లు సామినేని మనోహర్, నకిరికంటి వెంకట్ ,గొట్టి నాగరాజు, ఇద్రి నరసింహారావు వేదులాపురి సైదా తదితరులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్లో బాదుడే బాదుడు కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన హోర్డింగ్ లను మున్సిపల్ సిబ్బందితో వడి చప్పుడు కాకుండా తొలగించారని చెప్పారు. అంతకుముందు అధికార పార్టీ రాష్ట్ర మంత్రి, శాప్ చైర్మన్ రాక సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మాత్రం అలాగే ఉంచారని ఎప్పుడో అయిపోయిన కార్యక్రమానికి ఫ్లెక్సీలు ఉంచిన అధికారులు తమ పార్టీ బాదుడే బాదుడు కార్యక్రమం సందర్భంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసేందుకు కూడా అవకాశం లేకుండా అధికార పార్టీ నేతలు ఫ్లెక్సీలు ఉంచితే కనీసం పట్టించుకోలేదని ఇప్పుడు ఎవరికి అభ్యంతరం లేని, అడ్డుగా లేని తమ పార్టీ ఫ్లెక్సీలను అన్యాయంగా తొలగించారని వారు ఆరోపించారు. బాదుడే బాదుడు బహిరంగ సభకు



వచ్చిన వేలాదిమంది జనాన్ని, ప్రజాస్పందనను చూసి ఆ పార్టీలో భయం పట్టుకుందని చంద్రబాబు నాయుడు పేరు విన్నా, ఫోటోలు చూసినా జ్వరం వస్తుందని అది తట్టుకోలేక ఫ్లెక్సీలను తొలగించారని ఆరోపించారు.

## విశాఖ పరిపాలన రాజధాని అయితే రాయలసీమకు ఒరిగేదేమిటి?

● మంత్రి ఉషశ్రీ చరణ్‌పై మండిపడ్డ హనమంతరాయ చౌదరి



**కళ్యాణదుర్గం (చైతన్యరథం) నవంబరు 17:** విశాఖ పరిపాలన రాజధాని అయితే రాయలసీమకు ఒరిగేదేమిటి? మంత్రి ఉషశ్రీ చరణ్ ఈ ప్రాంత వాసి అయ్యిండి మూడు రాజధానులు కావాలని అనడానికి సిగ్గు అనిపించడం లేదా? అని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి నిలదీశారు. గురువారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పత్రికా సమావేశంలో ఉన్నం మాట్లాడుతూ... స్థానిక శాసనసభ్యురాలు, మంత్రి ఉషశ్రీ చరణ్ మూడు రాజధానులు ముద్దు... ఒక రాజధాని వద్దు అంటూ నియోజకవర్గంలో మానవహారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. ఆందోళన పేరుతో మంత్రి పలువురిని బెదిరించి ప్రభుత్వ ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులను బలవంతంగా తరలించి ఆందోళన చేపట్టడం నీచమైన చర్య అని అన్నారు. మూడు రాజధానులు అంటూ ప్రజల్ని మోసం చేస్తున్న వైసీపీ ఆనాడు ప్రతిపక్షంలో ఉండగా అమరావతి రాజధానిగా శాసనసభలో ఎందుకు ఒప్పుకున్నారో చెప్పాలన్నారు. జగన్‌రెడ్డి ద్వంద వైఖరిపై ప్రజలు గమనిస్తున్నారని ప్రాంతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న ఉషశ్రీ చరణ్ ఇంత వరకు ఎక్కడ ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదని, ప్రజలు ఛీ కొడుతున్నా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. శ్రీ బాగ్ వడంబడిక ప్రకారమైతే రాయలసీమ జిల్లాల్లో ఒక దానిని రాజధాని చేయమని డిమాండ్ చేయాలగానీ విశాఖపట్నం రాజధాని కావాలని అంటూ వ్యాఖ్యానించడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ఆర్.జి శివశంకర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పాపంపల్లి రామాంజనేయులు, మండల కన్వీనర్ డీకే రామాంజనేయులు, గరుడాపురం సర్పంచ్ లక్ష్మణమూర్తి, మాజీ జెడ్పిటిసి కొల్లాపూరప్ప, మాజీ జెడ్పిటిసి మల్లికార్జున, మాజీ సర్పంచ్ గోవిందరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశులు, పాపంపల్లి గడ్డం రామాంజనేయులు, రామన్న, పట్టణ వైస్ ప్రెసిడెంట్ కొనే సాయినాథ్, తిమ్మసముద్రం మాజీ ఎంపీటీసీ రామాంజనేయులు, దాసరి గోపి, కొత్తూరు పోతులరాజు, బేల్దారి రామాంజనేయులు, కాపర్లపల్లి ఓబులేష్, తదితరులు పాల్గొన్నారు.

# విస్సన్న పేటలో బాదుడే బాదుడు

**తిరువూరు (చైతన్యరథం) నవంబరు 17:**: పుట్రేల గ్రామ పంచాయితీలో గురువారం బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. గ్రామ, మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి నియోజకవర్గ ఇన్చార్జి శావల దేవదత్ గ్రామంలో రెండవ రోజు దక్షిణ హరిజన వాడలో వున్న ప్రతి ఇంటికి వెళ్ళి బాదుడే బాదుడు కరపత్రాలు పంచి, వైసీపీ ప్రభుత్వం పరిపాలనలో ప్రజల మీద పడుతున్న భారాలను వివరించారు. హరిజన వాడ వాసులు మాట్లాడుతూ త్రాగు నీటి కొరత తీవ్రంగా వుందని అన్నారు. అలాగే కాలనీలో పక్కా ఇళ్ళు రెండు వందలకు పైగా అవసరం వున్నా, ఒక్క కాలనీ ఇళ్లు కూడా కట్టలేదు అన్నారు. వృద్ధ దంపతులకు పెన్షన్ అర్హత వున్నా, ఇవ్వటం లేదు అని వాపోయారు. చిన్న బడ్డి కొట్టు లాంటి ఒక షాప్ హరిజన వాడలో నడుపుతుంటే, ఆ షాప్ కు కరెంట్ బిల్లు 3000 పైగా వస్తుందని షాప్ పెద్దమ్మ తెలిపారు. డ్రైనేజీ సమస్యతో వర్షం వచ్చినప్పుడు ఇబ్బంది కరంగా వుంది అని కాలనీ వాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదత్ గారితో పాటు గ్రామ పార్టీ అధ్యక్షులు దొడ్డా కృష్ణారెడ్డి గారు, గాదె గణపతి రెడ్డి గారు, క్లస్టర్ ఇంచార్జ్ కవులూరి రాజా చంద్రమౌళి గారు, అశోక్ రెడ్డి గారు, వనమా ప్రసాద్ గారు, కొలికపోగు సర్వేశ్వరరావు గారు, కారుమంచి జయరాజు, కొలికపోగు గాబ్రియల్ గారు, గొల్లముడి రామకృష్ణ గారు, కంచర్ల వసంత రావు గారు, దుబ్బాకు వెంకటేష్ గారు, కన్నేపోగు డేవిడ్ రాజు గారు, దుబ్బాకు యోహాన్ గారు, దుబ్బాకు రణధీర్ గారు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి గోరంట్ల ఆర్థిక సాయం



**రిజమండ్రి (చైతన్యరథం) నవంబరు 17:** రాజమండ్రి రూరల్ స్థానిక 16వ వార్డులో ఆవ వాంబే గృహాల సమీపంలో దీపావళి రోజున బాణాసంచా తయారు చేస్తుండగా ప్రమాధవశాత్తు పేలుడు సంభవించి కోటెశ్వరరావు (35) మృతి చెందారు. ఘటనపై స్పందించిన నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. కోటేశ్వరరావు మృతి చెందడంతో అనాథైలన ఆయన భార్య, పిల్లలను గురువారం కలిసి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేవారు. పేలు సంభవించడం వల్ల కోల్పోయిన ఇంటి స్థానంలో మరో నూతన గృహాన్ని నిర్మించేందుకు అవసరమైన సాయాన్ని చేయాల్సిందిగా అధికారులకు అదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతలో మదమంచి స్వరూప ఆధ్వర్యంలో మాటా-మంతి



**అనంతపురం (చైతన్యరథం) నవంబరు 17:** రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అనంతపురం జిల్లా టీడీపీ మహిళ కమిటీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మేయర్ మదమంచి స్వరూప వ్యాఖ్యానించారు. గురువారం రాష్ట్ర తెలుగు మహిళ ఆదేశాల మేరకు అనంతపురం నగరంలో మూడవరోజు మాటామంతి కార్యక్రమం స్థానిక 36వ డివిజన్‌లో చేపట్టారు. ఈ సందర్భంగా గత టీడీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధిని వివరించారు. జగన్‌రెడ్డి పాలనలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై ప్రజల్లో చర్చ జరగాలని, ప్రభుత్వ అరాచకాలను ప్రతిఒక్కరూ ప్రశ్నించాలన్నారు. రాబోయే రోజుల్లో టీడీపీ ఖచ్చితంగా అధికారంలోకి వచ్చి తీరుతుందని, పార్టీకి సేవలందించిన ప్రతి ఒక్కరికి రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ ఆర్గనైజింగ్ సెక్రటరీ అంచల రంగమ్మ, తెలుగు మహిళా నాయకురాలు అరుణ లక్ష్మి ,స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

# కామాక్షి మృతదేహాన్ని ఆమె కుటుంబానికి అప్పగించాలి

## ● రోడ్డుపై బైఠాయించిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, పార్టీ శ్రేణులు



అనపర్తి (చైతన్యరథం) నవంబరు 17: కామాక్షి మృతదేహాన్ని తక్షణమే కుటుంబ సభ్యులకు అప్పగించాలని టీడీపీ శ్రేణులు రోడ్‌పై బైఠాయించారు. బిక్కవోలు మండలం ఆర్ఎస్ పేటలో కామాక్షి నివాసం వద్ద వారు ఆందోళనకు దిగారు. దీంతో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డితో పాటు నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక వైసీపీ నాయకులు తమ ఇంటి స్థలాన్ని ఆక్రమించి చిత్రహింసలకు గురిచేయడంతో కోటిపల్లి కామాక్షి, ఆమె కొడుకు ఈనెల 14న బలభద్రపురంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కాకినాడ జీజీహెచ్‌లో చికిత్సపొందుతూ కామాక్షి (55) మృతి చెందారు. చికిత్సపొందుతున్న కొడుకు మురళీకృష్ణ పరిస్థితి విషమంగా ఉంది. తమ ఇంటి స్థలం అక్రమణకు స్థానిక వైసీపీ నాయకులే కారణమని కామాక్షి, మురళీకృష్ణ సెల్ఫీ వీడియోలో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేయకపోవడం దారుణమని అనపర్తి టీడీపీ మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. రోడ్డుపై బైఠాయించి మృతదేహాన్ని తక్షణమే ఆ కుటుంబానికి అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవరత్నాల పేరుతో జగన్‌రెడ్డి నవ మోసాలు

## ● నూజివీడులో ఇంటింటికి ముద్దరబోయిన



నూజివీడు (చైతన్యరథం) నవంబరు 17: నవరత్నాల పేరుతో జగన్‌రెడ్డి నవ మోసాలకు పాల్పడుతున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. నూజివీడు పట్టణంలోని నాలుగో వార్డ్‌లో మన ఇంటికి మన ముద్దరబోయిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నవరత్నాల పేరుతో జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు. సంపూర్ణ మద్యం నిషేధం తీసుకొస్తానన్న జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని అన్నారు. ధరలు పెంచితే మద్యం తాగడానికి పేదలు వెనకడుగు వేస్తారని చెప్పిన జగన్‌రెడ్డి... అధికారంలోకి వచ్చాక దశల వారిగా మద్యం అమ్మకాలు పెంచి పోషిస్తున్నారని అన్నారు. జగన్‌రెడ్డి కల్తీ మద్యానికి ఇప్పటికే అనేక మంది చనిపోయారని, చివరికి సొంత బ్రాండ్లను తీసుకువచ్చి జనాల జేబులకు చెల్లి పెడుతున్నారన్నారు. మద్య నిషేధం లానే ప్రతి పథకంలోనూ జగన్ రెడ్డి మోసాలకు పాల్పడుతున్నారి అన్నారు. అమ్మ ఒడి, విద్యాదీవెన ఇస్తూ విద్యార్థులకు మేనమామగా జగన్‌రెడ్డి మారలేదని ఉపాధ్యాయ పోస్టులు ఇవ్వకుండా పాఠశాలలో మూతపెట్టి వారి పాలిట కంసుడిగా మారారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ నూజివీడు మున్సిపల్ పరిధిలో గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ ముందుకు సాగగా వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని మీరు అధికారంలోకి రావడం తథ్యం అంటూ పెద్దవారి ఆశీస్సులు ఇస్తూ ఉండగా ముద్దరబోయిన ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి చంద్రశేఖర్ వీరకుమార్, వార్డు ప్రెసిడెంట్ ఆర్.నలినీకాంత్,సెక్రటరీ పసుపులేటి.రంగనాథ్, మేకల రఘు, ఏలూరు పార్లమెంట్ తెలుగు మహిళ కమిటీ సభ్యురాలు గొల్లు దుర్గ దేవి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తలపంటి రాజశేఖర్, పట్టణ క్లస్టర్ ఇన్‌చార్జ్ మండ శ్రీనివాసరావు, కౌన్సిలర్ దాసరి స్వామి, యార్లగడ్డ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ కందుపల్లి చెన్నారావు, పాదం సత్యనారాయణ, వేమూరి కృష్ణ,పట్టణ తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ శుభాని, నూజివీడు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు అరికోటి సంగీతరావు,నూజివీడు మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ తాళం వెంకటేశ్వరరావు,పట్టణ కార్యనిర్వాణ కార్యదర్శి పటాన్ వజీర్,రాయి రంగారావు, పట్టణ కమిటీ టీడీపీ కార్యదర్శి చీపురాంప్రసాద్, గోళ్ళ చింతలు, కండోజి, కాటూరి దుర్గాప్రసాద్, షేక్ మునాఫ్, సి.రెడ్డి సత్యనారాయణ, షేక్ జిలానీ, తురకా మాణిక్యాలరావు, తేనేటి కిరణ్ పాల్గొన్నారు.

# నిడదవోలులో ఆర్‌టీఎస్ ట్రైనింగ్

## ● పాల్గొన్న నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు



నిడదవోలు (చైతన్యరథం) నవంబరు 17: వచ్చే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు శ్రేణులకు సూచించారు. గురువారం వెలివెన్ను గ్రామంలో నిర్వహించిన ఆర్‌టీఎస్ ట్రైనింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సాంకేతికతను ఉపయోగించుకుని నియోజకవర్గంలోని ఓటర్ల జాబితాను పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్‌టీఎస్ ట్రైనింగ్ కమిటీ సభ్యులు యర్రా వేణు గోపాల్ రాయుడు, కోరాడ వెంకటేశ్, జగదీశ్, నిడదవోలు పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, నిడదవోలు మండల టీడీపీ అధ్యక్షులు వెలగన సూర్యారావు, పెరవలి మండల టీడీపీ అధ్యక్షులు అతికాల రామకృష్ణమ్మ, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ ఇన్‌ఛార్జ్‌లు, పట్టణ వార్డ్ కమిటీలు, మండల పార్టీ కమిటీలు, గ్రామపార్టీ కమిటీలు నిడదవోలు నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి పాలనలో పస్తులుంటున్న పేదలు

## ● జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు




వినుకొండ (చైతన్యరథం) నవంబరు 17: జగన్‌రెడ్డి పాలనలో పేదలు మరింత పేదలుగా మరిపోతున్నారని, పనులు లేక, పెరిగిన ఖర్చులతో పస్తులుండాల్సిన పరిస్థితి దాపరించిందని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు వినుకొండ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ జీ.వీ ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి మూడున్నరేళ్లలోనే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. నిత్యం ప్రజలపై జె ట్యాక్స్ పేరుతో పన్నుల భారాన్ని మోపడమే కాకుండా విద్యుత్, ఆర్టీసీ బస్ ఛార్జీలు, నిత్యావసరాల ధరలు, చెత్తపై పన్ను ఇలాల అన్నింటా దోచుకుంటున్నారని అన్నారు. రాష్ట్రాభివృద్ధి చేయలేని దద్దమ్మ జగన్‌రెడ్డికి పరిపాలించే అర్హత లేదన్నారు. దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలనకు ప్రజలు చరమగీతం పాడాల్సిన సమయం వచ్చిందన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. పట్టణంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో ఆక్వా రంగం తిరోగమనం

## ● బచ్చుల అర్జునుడు మండిపాటు



గన్నవరం (చైతన్యరథం) నవంబరు 17: జగన్‌రెడ్డి పాలనలో ఆక్వా రంగం తిరోగమనంలో పయనిస్తోందని, ఆక్వా రైతులు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారని శాసనమండలి సభ్యుడు, టీడీపీ ఇన్‌ఛార్జ్ బచ్చుల అర్జునుడు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఉంగుటూరు మండలం ఎలుకపాడు, లంకపల్లి గ్రామాలలో నిర్వహించిన గ్రామ చైతన్య కార్యక్రమంలో అయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఆక్వా రైతులకు విద్యుత్తును రూ.1.50 చొప్పున సరఫరా చేస్తామన్న జగన్ రెడ్డి రెండేళ్లకే మడమ తిప్పారు. చంద్రబాబు హయాంలో దేశంలోనే అగ్రభాగాన ఉన్న ఆక్వారంగం నేడు జగన్ రెడ్డి పాలనలో పతనావస్థకు చేరిందన్నారు. మద్దతు ధర లభించక ఆక్వా రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. షరతుల పేరుతో సబ్సిడీలు ఎత్తివేసి, జే ట్యాక్స్‌తో ఆక్వా రైతులను దోచుకుంటున్నారు. జగన్‌రెడ్డి పాలనలో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారు. పంటలకు మద్దతు లేదు, పంట నష్టపోయిన వారికి పరిహారం అందలేదు, రైతు భరోసా రైతు దగాగా మారింది. అన్నదాతల ఆత్మహత్యల్లో దేశంలోనే మూడో స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే రెండో స్థానంలో ఏపీ ఉందని, 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటుచేసి ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పి జగన్ రెడ్డి చేతులెత్తేశారు మండిపడ్డారు.

# జగన్‌రెడ్డి పాలనకు కాలం చెల్లింది : కందుల నారాయణరెడ్డి



మార్కాపురం (చైతన్యరథం) నవంబరు 17: రాష్ట్రంలో జగన్ పాలనకు ఇక కాలం చెల్లిందని, ఎక్కడ చూసినా రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతోందని, ఏ ప్రాంతంలో చూసినా వైసీపీ నాయకుల భూ కబ్జాలే కనిపిస్తున్నాయని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం మరో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని, రాష్ట్రంలో రోడ్లు కాదు కదా కనీసం గుంతలు పుడ్చే పరిస్థితి కూడా లేదన్నారు. జగన్‌రెడ్డికి పాలన చేతగాక ప్రాంతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయం లబ్ది పొందుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. అనంతరం జరిగిన కందుల నారాయణరెడ్డి జన్మదిన వేడుకల్లో ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు, బనగానపల్లి మాజీ శాసనసభ్యులు బీసీ జనార్దన్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు, అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్, కొండెపి శాసనసభ్యులు డోల వీర బాలాంజనేయ స్వామి, కనిగిరి టిడిపి ఇన్‌ఛార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, చీరాల టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎం. ఎం కొండయ్య యాదవ్, ఆర్‌టీఎస్ ట్రైనింగ్ సభ్యులు పసుపులేటి పాపారావు, అరుణరెడ్డి, మార్కాపురం నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కందుల రామిరెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లవల్లి సత్యనారాయణ, మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీల సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కమిటీ కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షులు సభ్యులు, సోషల్ మీడియా సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని నారాయణరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# దళితుల హక్కులకై 24న తిరుపతిలో సమరభేరి

● యావత్ దళిత జాతీ హాజరు కావాలని సప్తగిరి ప్రసాద్ పిలుపు



చిత్తూరు (చైతన్యరథం) నవంబరు 17: పోయిన దళితుల హక్కులను కాపాడుకోవడం కోసం ఈ నెల 24వ తేదిన తిరుపతిలో చేపట్టనున్న దళితుల సమరభేరికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ పిలుపునిచ్చారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దళితులపై అనేక దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని, ఎస్సీ,ఎస్టీ నిధులు సైతం పక్కదారి పట్టించి దళిత జాతికి ప్రభుత్వం అన్యాయం చేస్తోందన్నారు. పోయిన మన హక్కుల్ని రాబట్టుకోవాలంటే సమరభేరి ద్వారా ప్రతి ఒక్క దళితుడు తన గొంతును విప్పాలని కోరారు. దళితులకు చెందిన 27 ప్రభుత్వ పథకాలను రద్దు చేయడంతో పాటు నాడు మేనమామ అన్న వ్యక్తి ఈరోజు కంసుడు లాగా తయారయ్యాడని అన్నారు. ఒక పథకం ప్రకారం దళితులను విద్యకి, ఉపాధికి దూరం చేసే కుట్ర పన్నుతున్నారని అన్నారు. దళితులపైన దాడులు, దళితులపైన హత్యలు, దళితులపై అత్యాచారాలు, విద్యా, ఉద్యోగాలలో దళిత అధికారులకు ప్రాధాన్యత లేనటువంటి పోస్టులతో దళితులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఇంత జరుగుతున్నా వైసిపిలో ఉన్న దళిత ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, కనీసం నోరు తెరిచి మాట్లాడే పరిస్థితి లేదన్నారు. తిరుపతి వేదికగా చేపట్టే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కార్పొరేటర్ అశోక్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, నియోజకవర్గం చిత్తూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజా, తవనంపల్లి బీసీ సెల్ అధ్యక్షుడు వినాయక, పుతలపట్టు బీసీ సెల్ అధ్యక్షుడు ధరణి ప్రకాష్, కృష్ణమూర్తి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్తం తాగడమే పనిగా పెట్టుకున్న జగన్‌రెడ్డి : బోడె ప్రసాద్



పెనమలూరు (చైతన్యరథం) నవంబరు 17: జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడినినాటి నుండి ప్రజల రక్తం తాగడమే పనిగా పెట్టుకుందని, విద్యుత్ చార్జీలు ఏడు సార్లు పెంచి పేద ప్రజలను సంక్షేమ పథకాలకు దూరం చేస్తున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్ వ్యాఖ్యానించారు. గురువారం ఉయ్యూరు మండలం, పెద ఓగిరాల గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోడె ప్రసాద్ మాట్లాడుతూ... గ్యాస్ ధరలు విపరీతంగా పెంచేసారని, పప్పు,ఉప్పు,నూనె ధరలు ఆకాశాన్ని అంటుతుండడంతో పేద ప్రజలు పట్టెడన్నం కడుపునిండా తినలేని దైన స్థితికి ఈ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. చెత్తపై పన్ను విధించడం దారుణమని చెత్త పన్ను రద్దుచేసే వరకు తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందని, ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపేందు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

# పామర్రులో వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



పామర్రు (చైతన్యరథం) నవంబరు 17: మొవ్వ మండలం భట్లపెనుమర్రు గ్రామంలో జరిగిన బాదుడే బాదుడు నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ మేరకు జగన్‌రెడ్డి వైఫల్యాలను వివరిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అదోగతి పాలైందని, నిత్యం ప్రజలపై పన్నుల భారం మోపి దోచుకుంటున్నారని అన్నారు. రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండవ శ్రీకృష్ణ, గొట్టిపాటి శ్రీధర్, గ్రామ పార్టీ అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి పెనుమత్స నాగరాజు, తలకటూరి మేస్త్రి నాని, గొట్టిపాటి అరవింద్, చాలసాని శ్రీధర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అంగడాల రాఘవేందరరావు, అంగడాల గోవింద్, అంగడాల నాగబాబు, అంగడాల సుబ్బారావు, సొంటి వెంకటేశ్వరరావు, సంగిశెట్టి నాగభూషణం, చలసాని ఫణి, బోలెం వెంకటరామయ్య, చిన్న స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకటగిరిలో ఆర్‌టీఎస్ ట్రైనింగ్



వెంకటగిరి (చైతన్యరథం) నవంబరు 17: వెంకటగిరి పట్టణం ఎస్ఎల్ఆర్ ఫంక్షన్ హాల్ నందు మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి నాయకులతో టీడీపీ నేతలు గురువారం ఆర్‌టీఎస్ శిక్షణ సమావేశం, నియోజకవర్గ విస్తృత సమావేశం నిర్వహించారు. ఆర్‌టీఎస్ శిక్షణ నిర్వహకులు రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి, రవి నాయుడు, పార్లమెంట్ ఐటీడీపీ అధ్యక్షులు యచేంద్ర, పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీవతిబాబు, పార్లమెంట్ నాయకులు సుమంత్, వెంకటగిరి నియోజకవర్గ నాయకులకు ఆర్‌టీఎస్‌పై శిక్షణ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్, మాజీ పార్లమెంట్ సభ్యులు పనబాక లక్ష్మి, పార్లమెంట్ మహిళా అధ్యక్షులు చక్రాల ఉషా, అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు, పార్లమెంట్ నాయకులు, నియోజకవర్గ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు, వార్డు, పంచాయతీల అధ్యక్షు ప్రధాన కార్యదర్శులు, అనుబంధ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఏ మొఖం పెట్టుకుని మంత్రి ఉషాశ్రీ చరణ్ మూడురాజధానులకు మద్దతు ఇస్తారు? : మాదినేని ఉమా




**కళ్యాణదుర్గం (చైతన్యరథం) నవంబరు 17:** ఏమాత్రం అభివృద్ధి పనులు చేపట్టకుండా మూడు రాజధానులకు మద్దతు అంటూ రోడ్లెక్కడానికి రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ కు సిగ్గుండాలని అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు దుయ్యబట్టారు. కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉమామహేశ్వర నాయుడు మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతి రాజధానికి మద్దతు పలికి కనీసం 35 వేల ఎకరాలు ఉండాలని ప్రకటించిన జగన్ మోహన్ రెడ్డి ప్రస్తుతం మూడు ప్రాంతాల మధ్య విద్వేషాలు రగిలించడానికి మూడు రాజదానులు అంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని రాష్ట్రంలో, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఏమాత్రం అభివృద్ధి పనులు చేయకుండా మూడు రాజధానులు అంటూ రోడ్డు ఎక్కటానికి మంత్రికి సిగ్గుందా అంటూ ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వివిధ రంగాలకు కేటాయించిన నిధులు జరిగిన అభివృద్ధి పనులు కూలంకషంగా ఉమామహేశ్వర్ నాయుడు వివరించి మూడు రాజధానులకు మద్దతు అంటే మూడు ప్రాంతాల మధ్య విద్వేషాలు సృష్టించడానికి ఇటువంటి అరాచకాలు చేస్తున్నారని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గత తెదేపా ప్రభుత్వంలో సాగునీటి పథకాలకు ?.6,500 కోట్లు వెచ్చిస్తే ప్రస్తుతం ?.650 కోట్లు కూడా కేటాయించకుండా కనీసం 10% కూడా నిధులు వెచ్చించలేదని ఉమామహేశ్వర నాయుడు విమర్శించారు.

## జగన్‌రెడ్డి పాలనలో పేదల జీవితాలు తల్లకిందులు

**● బొండా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు**



**విజయవాడ (చైతన్యరథం) నవంబరు 17:** రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలన వల్ల పేదల జీవితాలు తల్లకిందులైయ్యాయని, పప్పు, ఉప్పు, నిత్యావసర ధరలు అన్ని ఆకాశాన్ని అంటుతున్నా ముఖ్యమంత్రి జగన్‌కు మాత్రం చలనం కలడం లేదని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. గురువారం నియోజకవర్గంలోని 59వ డివిజన్ ఒకటో బ్లాక్‌లో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి జగన్‌రెడ్డి దోపిడి పాలనపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... టీడీపీ ప్రభుత్వంలో ప్రశాంతంగా బతికిన పేదలు ఈనాడు నరకం చూస్తున్నారని, ఒక వైపు బాదుడు, మరోవైపు వాతలు పెడుతూ జగన్‌రెడ్డి సర్కార్ పేదల నడ్డి విరుస్తోందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత ఒక్క జగన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి ఇంత వరకు ఆ పని ఎందుకు చేయలేదన్నారు. వైసీపీ నేతలు ఇంటింటికీ వెళ్తుంటే ప్రజలు ఎదురు తిరిగి కొట్టే పరిస్థితి ఉందన్నారు. ఏ గడప తొక్కిన ఒక్క ఛాన్సు ఇచ్చి మోసపోయామని బాధపడుతున్న పరిస్థితి అందరిలో ఉందన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వానికి త్వరలోనే కాలం చెల్లే రోజు దగ్గరలోనే ఉందన్నారు. రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కస్తూరి విశ్వనాథనాయుడు అధ్వర్యంలో బాదుడే బాదుడు



**రైల్వే కోడూరు (చైతన్యరథం) నవంబరు 17:** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం నందు రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ కస్తూరి విశ్వనాధ నాయుడు ఆధ్వర్యంలో జాతీయ తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా గురువారం పుల్లంపేట మండలంలోని అనంతయ్య పల్లి గ్రామపంచాయతీ మరియు పుత్తనవారిపల్లి గ్రామపంచాయతీ, రంగంపల్లి గ్రామపంచాయతీల నందు ఇంటింటికి తిరిగి బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. జగన్‌రెడ్డి అవినీతి ప్రశ్నిస్తూ రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గం స్థాయి నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ కమిటీ సభ్యులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక విమానాల్లో పాపపు సొమ్ము

**● శాసనసభ్యులు గద్దె రామమోహన్**



**విజయవాడ (చైతన్యరథం) నవంబరు 17:** గతంలో దేశ ప్రధానులు ప్రత్యేక విమానాల్లో ప్రయాణం చేయడం, కాలాగుణంగా తదుపరి రాష్ట్ర ముఖ్యమంత్రులు ప్రత్యేక విమానాల్లో ప్రయాణాలు చేయడం చూడడం జరిగిందని, ప్రస్తుతం ప్రత్యేక విమానాల్లో పాపపు సొమ్ము వెళ్ళడం చూస్తున్నామని శాసనసభ్యులు గద్దె రామమోహన్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 22వ డివిజన్ కృష్ణలంక గంగానమ్మ గుడి ఏరియాలో శాసనసభ్యులు గద్దె రామమోహన్ పర్యటించి స్థానికుల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం స్వయం ఉపాధి నిమిత్తం రజక సోదరులు జి. కృష్ణ, కె.శ్రీనివాసరావులకు రూ.50 వేలు విలువ చేసే రెండు ఇస్త్రీ బళ్ళు మరియు జి. లక్ష్మికి రూ.15 వేలు విలువ చేసే తోపుడు బండిని గద్దె రామమోహన్ సొంత నిధులతో అందజేశారు. తదుపరి తెదేపా నాయకులు కేశినేని శివనాథ్ మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో గద్దె రామమోహన్ పాల్గొని 400 మందికి అన్న వితరణ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గద్దె రామమోహన్ మాట్లాడుతూ ప్రత్యేక విమానాల్లో నోట్లకట్టలు వెళ్ళడం చూస్తుంటే ఏం జరుగుతుందో ఎవరికీ అర్థం కావడం లేదన్నారు. ప్రత్యేక విమానాల్లో డబ్బుల తరలింపులో జగన్‌కు, విజయసాయిరెడ్డికి అత్యంత ఆత్మీయుడు, అరవిందో ఫార్మసీ శరత్చంద్ర రెడ్డి రెండో భార్య కనికారెడ్డి పాత్ర ఉన్నట్లుగా ఈ.డీ పేర్కొనటం జరిగిందన్నారు. ఇటీవల ఢిల్లీ లిక్కర్ స్కామ్ విషయంలో శరచ్చంద్ర ఇప్పటికే అరెస్టు అయ్యారని, ఆంధ్రప్రదేశ్లో జగన్ ప్రభుత్వం 108 వాహనాల కాంట్రాక్ట్ శరత్చంద్రారెడ్డికే అప్పజెప్పడం జరిగిందన్నారు. ఏ విమానాల్లో డబ్బులు తరలించబడ్డాయో అదే కంపెనీ విమానాల్లోన్నే జగన్ అనేక మార్లు ప్రయాణించారని తెలుస్తోందని, దీనిపై పూర్తి వివరాలు వస్తే జగన్ ప్రభుత్వంలోని ఎంతమంది పెద్దలు, వైకాపా నాయకుల జాతకాలు బయటపడతాయన్నారు. ఆంధ్రరాష్ట్రంలో జగన్ మద్యం త్రాగి ప్రజలు ప్రాణాలు కొల్పోతున్నారని, తక్కువ మద్యంలో ఎక్కువ కిక్ వచ్చేలా విషపూరిత రసాయనాలు కలిపి కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించుకుంటున్నారన్నారు. ఆ అక్రమ సొమ్మును ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని గద్దె రామమోహన్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు పలిశెట్టి అన్నారావు, పెద్ది అన్నారావు, గజ్జలకొండ కృష్ణ, గొర్ల గోవింద్, జానా ధానేష్, మోటేపల్లి చిన్నా, గొరిపర్తి నామేశ్వరరావు, గద్దె రమేష్, రాజు, వల్లూరు మధు, మద్ది మాధవిలత, బండారు కుమారి తదితరులు ఉన్నారు.


PRODUCE OF INDIA
NET.QTY 180 ML
Andhra
GALAXY
జే-బ్రాండ్స్ తో
భారీ దోపిడీ
ఈ నెల 10 నుంచి
భారీగా పెరిగిన జే-బ్రాండ్స్ ధరలు
ఎక్కడా బహిరంగ ప్రకటన చేయకుండా
ధరలు పెంచేసి.. డబ్బులు పోగేస్తున్న తాడేపల్లి ప్యాలెస్